ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -228 | పేజీలు - 12 వెల - 03/- | శుక్రవారం 28 నవంబర్ 2025

# కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..




**సీనియర్ నేతలతో త్వరలో కీలక సమావేశం**

**హాజరుకానున్న రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్**

**అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే తుది నిర్ణయమని వెల్లడి**

**ఢిల్లీ నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అధికార పోరుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దృష్టి సారించారు. అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ నేతలతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు గురువారంమిగతా 2లో...

# ఆధార్ ఉన్నంత మాత్రాన ఓటు హక్కు ఇవ్వాలా?



- చొరబాటుదారులకు ఆధార్ కార్డులు జారీ కావడంపై సుప్రీంకోర్టు ఆందోళన
- పౌరసత్వానికి ఆధార్ కార్డు రుజువు కాదని మరోసారి స్పష్టీకరణ
- ఓటర్ల జాబితా సవరణపై ఈసీకి డిసెంబర్ 1 వరకు గడువు

**ఢిల్లీ నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి కూడా ఆధార్ కార్డులు అందుతున్నాయని, అలాంటప్పుడు ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన వారికి ఓటు హక్కు కూడా కల్పించాలా? అని సుప్రీంకోర్టు కీలక ప్రశ్న లేవనెత్తింది. ఆధార్ కార్డు కేవలం సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడానికి మాత్రమేనని, మిగతా 2లో...



## ప్రభుత్వ విద్యార్థులకు ఫుట్ బాల్ మెళుకువలు

**కొత్తవలస పాఠశాలను సందర్శించిన సాకర్ లెజెండ్ డేవిడ్ బెక్ హామ్...**

**యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ హెూదాలో విద్యార్థులతో గడిపిన ఫుట్‌బాల్ దిగ్గజం**

**విద్యార్థులతో కలిసి ఆడుతూ ఫుట్‌బాల్ మెళకువలు నేర్పిన బెక్‌హామ్**

2లో.

# అమరావతి దేవతల రాజధాని

**వెంకటపాలెం శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన**

**రెండు దశల్లో రూ.260 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు**

**రెండేళ్లలో ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని టీటీడీకి సూచన**

**రాజధాని కోసం భూములిచ్చిన రైతులను అభినందించిన ముఖ్యమంత్రి**



అమరావతి **నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ.260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఆలయ విస్తరణ పనులను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం,మిగతా 2లో...

# ప్రపంచానికే ఆదర్శం మన యువత..

**వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ**

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు



**ఢిల్లీ నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. మిగతా 2లో...

## తెలంగాణ 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట

**తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు**

**ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసిన సింగిల్ బెంచ్**

**తాజాగా సీజే ధర్మాసనం ఉత్తర్వులు**




2లో.

# లడ్డూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ జీఎం అరెస్ట్

**కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్న సిట్**

**సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తు**


**ఈ కేసులో పదో అరెస్ట్‌గా నమోదైన ఘటన**



తిరుమల**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్),మిగతా 2లో...

# మూడు కొత్త జిల్లాలు.. ఐదు రెవెన్యూ డివిజన్లు

**నోటిఫికేషన్ జారీ చేసిన ఎపి ప్రభుత్వం**



అమరావతి,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలతోపాటు ఐదు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన నోటిఫికేషన్లను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు మంగళవారం ఆమోదం తెలిపారు మిగతా 2లో...

# గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం రేవంత్ సమీక్ష



**పాలసీ డాక్యుమెంట్‌పై భేటీలో చర్చ**

హైదరాబాద్,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై రోజూ వరుస సమీక్షలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రోజుకో అంశంపై చర్చిస్తున్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగామిగతా 2లో...




# ఫైబర్ నెట్ కేసు క్లోజ్

**చంద్రబాబుకు బిగ్ రిలీఫ్ ..**

2లో.

**కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని తేల్చిన సీఐడీ**

**కేసు మూసివేతకు అభ్యంతరం లేదన్న ఫైబర్‌నెట్ ఎండీలు**

**ఫిర్యాదు చేసిన మాజీ ఎండీనే కేసు మూసివేతకు అంగీకారం**

## ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

**డిఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేసిన హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే**

**తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు లొంగిపోవాల్సిన అవసరం లేదని వెల్లడి**

**నిందితులను కస్టడీలో ఉంచి ఏం సాధిస్తారని ప్రశ్నించిన ధర్మాసనం**

**కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వానికి నోటీసులు**




అమరావతి,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న కె ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. వారికి ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డిఫాల్ట్ బెయిల్‌ను ఏపీ హైకోర్టు రద్దు చేస్తూ, ఈ నెల 26లోపు లొంగిపోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది.
ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.
మిగతా 2లో...

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# ప్రపంచానికే ఆదర్శం మన యువత..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# ఆధార్ ఉన్నంత మాత్రాన ఓటు హక్కు ఇవ్వాలా?

(మొదటి పేజీ తరువాయి)

దానిని పౌరసత్వానికి లేదా ఓటు హక్కుకు రుజువుగా పరిగణించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.
పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను (%ా×=%) సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. "పొరుగు దేశం నుంచి వచ్చిన ఓ కూలీకి రేషన్ కోసం ఆధార్ కార్డు ఇస్తే, అతడిని ఓటరుగా కూడా చేయాలా?" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎన్నికల సంఘం కేవలం పోస్టాఫీసు కాదని, ఓటరు దరఖాస్తుతో పాటు సమర్పించిన పత్రాల వాస్తవికతను పరిశీలించే అధికారం దానికి ఉందని స్పష్టం చేసింది.
పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. ఈసీ చేపట్టిన ప్రక్రియ నిరక్షరాస్యులైన సాధారణ ఓటర్లపై రాజ్యాంగ విరుద్ధమైన భారం మోపుతోందని అన్నారు. ఫారాలు నింపడం తెలియని వారిని జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ పౌరసత్వానికి తిరుగులేని రుజువు కాకపోయినా, నివాసానికి సంబంధించి ప్రాథమిక ఆధారంగా పరిగణించాలని వాదించారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సంబంధించిన పిటిషన్లపై డిసెంబర్ 1లోగా సమాధానం దాఖలు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

## తెలంగాణ 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట

**తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు**

హైదరాబాద్,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ గ్రూప్ 2 (2015) వివాదంపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట లభించింది. 2015-16 లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. వైట్ నర్, దిద్దుబాటు ఉన్న జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని టీజీపీఎస్సీపై ఆరోపణలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం.. గ్రూప్ 2 లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేసింది. ఈ తీర్పుపై టీజీపీఎస్సీ మరోమారు హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించి తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసింది.

## ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకు నిందితులు లొంగిపోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో విచారణ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కేసులో 400 మంది సాక్షులు ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ప్రాసిక్యూషన్ ఎంతమంది సాక్షులను చూపినా, విచారణ క్రమంలో ఆ జాబితా సగానికి తగ్గిపోవచ్చని అభిప్రాయపడ్డారు. "వారిని కస్టడీలో ఉంచడం ద్వారా ఏ ప్రయోజనం సాధిస్తారు? నిందితుల్లో ఒకరు సీనియర్ ఆఫీసర్. ఒకవేళ వాళ్ళు సాక్షులను ప్రభావితం చేస్తారని భావిస్తే, మేము కొన్ని షరతులు విధిస్తాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్లపై పది రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈలోగా పిటిషనర్లకు లొంగుబాటు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే, ట్రయల్ కోర్టు విధించిన షరతులు యథాతథంగా వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును తాము తప్పుపట్టడం లేదని, కేవలం మధ్యంతర రక్షణ మాత్రమే కల్పిస్తున్నామని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

## లడ్డూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ జీఎం అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.
అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.
భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

## గ్లోబల్ సమ్మిట్‌పై సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం

# అమరావతి దేవతల రాజధాని

(మొదటి పేజీ తరువాయి)

ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ వంటి నిర్మాణాలు చేపడతారు. ఇక రెండో దశలో రూ.120 కోట్లతో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, భారీ అన్నదాన సముదాయం, యాత్రికుల విశ్రాంతి భవనాలు, అర్చకులు-సిబ్బంది నివాస గృహాలు, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేస్తారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కలియుగ దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతోనే రాజధానికి అమరావతి అని పేరు పెట్టామని గుర్తు చేశారు. "దేవతల రాజధాని అమరావతే మన రాజధానిగా ఉండాలని సంకల్పించాం. కృష్ణానది ఒడ్డున 25 ఎకరాల్లో 2019లోనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కానీ గత ప్రభుత్వం విధ్వంసం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేస్తే, వారికి గత ఐదేళ్లు నరకం చూపించారు. ఆ వెంకన్ననే నమ్ముకున్న రైతులు 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరుతో పాదయాత్ర చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. తాను శ్రీవారికి పరమ భక్తుడినని, తమ ఇంటి దైవం ఆయనేనని చంద్రబాబు



తెలిపారు. "మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి స్వామిని చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను, ఎవరినీ చేయనివ్వను. తప్పు చేస్తే ఆయనే ఈ జన్మలో శిక్షిస్తాడు. నాడు స్వామివారి సేవకు వెళ్తుంటే నక్సలైట్లు 23 క్లైమోర్ మైన్లు పేల్చినా, ఆ స్వామి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను" అని నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే, తాను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు.
రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని చేపడతామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి



ఆలయాలను నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ముంబైలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయాన్ని నిర్మిస్తోందని ఉదహరించారు. భక్తులు కూడా ఆలయ నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా, సంపదతో వర్ధిల్లాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# ఫైబర్ నెట్‌కేసు క్లోజ్

**చంద్రబాబుకు బిగ్ రిలీఫ్ ..**

**కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని తేల్చిన సీఐడీ**

అమరావతి,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సహా మరో 15 మందికి ఊరట లభించింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ స్పష్టం చేయడంతో కేసును అధికారికంగా మూసివేశారు. ఈ మేరకు విజయవాడలోని ఏసీబీ కోర్టుకు సీఐడీ అధికారులు నివేదిక సమర్పించారు. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ నిన్న ఏసీబీ కోర్టుకు హాజరయ్యారు. సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలియజేశారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసును నమోదు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. టెర్రాసాఫ్ట్ అనే సంస్థకు రూ.321 కోట్ల మేర ఆయాచితంగా లబ్ధి చేకూర్చారని 2021 సెప్టెంబరులో అప్పటి ఫైబర్‌నెట్ ఎండీ మధుసూదన రెడ్డి సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత రెండేళ్లకు, 2023 అక్టోబరులో ఈ కేసులో చంద్రబాబునాయుడు పేరును నిందితుడిగా చేర్చారు.




అయితే, కేంద్రం నుంచి భారత్ నెట్ పథకం కింద విడుదలైన నిధులను టెర్రాసాఫ్ట్‌కు బదలాయించినట్లు సీఐడీ తన దర్యాప్తులో నిర్ధారించలేకపోయింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని సీఐడీ నివేదిక ఇవ్వడం, నాడు ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇప్పుడు కేసు మూసివేతకు అంగీకరించడం గమనార్హం.

# ప్రభుత్వ విద్యార్థులకు ఫుట్ బాల్ మెళుకువలు

**కొత్తవలస పాఠశాలను సందర్శించిన సాకర్ లెజెండ్ డేవిడ్ బెక్ హామ్...**

**బెక్‌హామ్ పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేశ్**

విశాఖపట్నం**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**
అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం, యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ డేవిడ్ బెక్‌హామ్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. నిన్న విశాఖపట్నం సమీపంలోని కొత్తవలసలో ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన సందర్శించి, అక్కడి విద్యార్థులతో సరదాగా గడిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ వెల్లడిస్తూ, బెక్‌హామ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు



తెలిపారు. నిన్న ఏపీలోని కొత్తవలస పాఠశాలకు ఎవరొచ్చారో చెప్పగలరా...? అంటూ లోకేశ్ ఓ ట్వీట్ చేశారు. అనంతరం మరో ట్వీట్ లో డేవిడ్ బెక్ హామ్ వచ్చాడని వెల్లడిస్తూ, ఓ వీడియోను కూడా పంచుకున్నారు. పాఠశాల పర్యటనలో భాగంగా బెక్‌హామ్ విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించాడు. తరగతి గదుల్లో వారితో మాట్లాడటమే కాకుండా, ప్లే గ్రౌండ్ లోకి వెళ్లి వారితో కలిసిపోయాడు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారితో ఆడిపాడాడు. బెక్‌హామ్ ఉత్సాహం, చురుకైన ప్రవర్తన విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తిని నింపాయని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు బెక్‌హామ్ సరదాగా ఫుట్‌బాల్ మెళకువలు నేర్పించాడు. "బెండ్ ఇట్ లైక్ బెక్‌హామ్" షాట్‌ను ఎలా ఆడాలో చేసి చూపించడంతో విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పిల్లల కలలు, విద్య పట్ల బెక్‌హామ్ చూపిస్తున్న నిబద్ధత ప్రశంసనీయమని లోకేశ్ అన్నారు. ఈ పర్యటన విద్యార్థులకు జీవితకాలం గుర్తుండిపోయే మధురానుభూతిని ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రకటించారు. అందరితో చర్చించకుండా, ఏకపక్షంగా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కీలక సమావేశానికి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా హాజరవుతారని ఖర్గే తెలిపారు. తాను అందరినీ చర్చలకు పిలుస్తున్నానని, ఆ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కూడా ఉంటారని వివరించారు. అందరితో మాట్లాడిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని మీడియాకు తెలిపారు. పార్టీలో హైకమాండ్ పాత్రపై ఖర్గే మాట్లాడుతూ.. హైకమాండ్ అంటే ఒక వ్యక్తి కాదని, అదొక బృందమని పేర్కొన్నారు. హైకమాండ్ బృందం అంతా కలిసి కూర్చుని తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# బతుకమ్మకుంట వ్యవహారం

**హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం**

**డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం**

హైదరాబాద్,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు
హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే ఇప్పటికే ఇక్కడ సుందరీకరణ పనులు సాగాయి. పూర్వవైభవం తీసుకుని వచ్చారు. ఇటీవల సిఎం రేవంత్ తదితరులు కలిసి ప్రారంభించారు.

# మూడు కొత్త జిల్లాలు.. ఐదు రెవెన్యూ డివిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరిగింది. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక రాష్ట్రంలో ఏర్పాటు కానున్న మూడు జిల్లాలను పరిశీలిస్తే.. రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వై రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్‌లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. ఎర్రగొండుపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. ఈ రెవెన్యూ డివిజన్‌లోని యర్రగొండుపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు తుర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాలో ఉండనున్నాయి. అలాగే ఇతర జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేయనున్నారు.

# డాక్టర్ సుధాకుమారి సేవలు అత్యుత్తమం

## సజావుగా విభాగాన్ని నడిపిన మెరుగైన అడ్మినిస్ట్రేటర్ - కేఎంసీ ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 27)**
కర్నూలు మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సుధాకుమారి ఈ నెల 30తో పదవీ విరమణ చేయనుండగా గురువారం కళాశాల ఆవరణలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం మరియు ఏపీ జి.డి.ఏ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ,"డా. సుధా కుమారి విభాగాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యంత సమర్థంగా నడిపిన అద్భుత అడ్మినిస్ట్రేటర్. విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేందుకు కీలకపాత్ర పోషించారు," అని ప్రశంసించారు. ఏడీయం. ఈ %డ% హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "వారి విభాగం ఆధ్వర్యంలో వెల్నెస్ క్లినిక్ అద్భుతంగా పనిచేస్తోంది. పని విషయంలో ఎప్పుడు అడిగినా ముందుండి సహకరించారు," అని కొనియాడారు.
ఏపీ జి.డి.ఏ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, సభ్యులకు గుర్తింపు లభించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. సన్మాన గ్రహీత డాక్టర్ సుధాకుమారి మాట్లాడుతూతన 38 ఏళ్ల ప్రభుత్వ సేవ ఎంతో సంతృప్తికరమని, కర్నూలు మెడికల్ కాలేజీలో మూడు సంవత్సరాల సేవ ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. విభాగం తరపున అనేక సర్వేలు, ప్రాజెక్టులు విజయవంతంగా అమలు చేయగలిగామని, సహకరించిన ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పారామెడికల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.
వీడ్కోలు వేడుకలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్స్ సిందియా శుభ్రప్రద, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, డాక్టర్ రేణుక, ఏపీ జి.డి.ఏ నాయకులు డాక్టర్ మాధవి శ్యామల, డాక్టర్ ధమ్మమ్ శ్రీనివాసులు, డాక్టర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి, డీసీఎస్‌లు డాక్టర్ రాధ, వెంకటరమణ, స్వర్ణకుమారి, అసిస్టెంట్ అధికారులు, మెడికల్, పారామెడికల్ సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్లు, సూపర్వైజర్లు, లెక్చరర్లు సహా పలువురు పాల్గొన్నారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్స్ తనిఖీలు

## కర్నూలు పోలీసుల కఠిన చర్యలు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 27)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ఈవ్ టీజింగ్, ఆకతాయి ప్రవర్తనను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు జిల్లా పోలీసులు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, వివిధ విద్యాసంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను పోలీసులు క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నారు. విద్యార్థినులు, విద్యార్థుల సురక్షిత వాతావరణం కోసం ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈవ్ టీజింగ్ లేదా ఆకతాయి వేధింపులు ఎదురైన సందర్భంలో వెంటనే డయల్ 112 లేదా డయల్ 100 ద్వారా సమాచారాన్ని అందించాలని విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యాసంస్థల వద్ద నిఘా పెంచి, ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై కౌన్సిలింగ్‌తో పాటు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వెల్లడించారు.

# కర్నూలులో బీపీఎస్-ఎల్ఆర్‌యస్ అమలు వేగవంతం చేయాలి

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని కమిషనర్ విశ్వనాథ్ హెచ్చరిక - అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు స్పష్టమైన సూచనలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 27)**
కర్నూలు నగరంలో బిల్డింగ్ పీనలైజేషన్ పథకం (బీపీఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం (ఎల్ఆర్‌యస్) అమలు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు సంజీవ్ కుమార్ ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని క్రెడాయ్ కార్యాలయంలో బిల్డర్లు, పట్టణ ప్రణాళిక సిబ్బందితో కలిసి గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు కీలక సూచనలు ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ, అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాలు, అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు వినియోగించుకునేలా అధికార యంత్రాంగం చురుకుగా పనిచేయాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయడం, బీపీఎస్%–%ఎల్ఆర్‌యస్ పథకాల ద్వారా తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఎల్ఆర్‌యస్ గడువు వచ్చే జనవరి 23 వరకు, బీపీఎస్ గడువు మార్చి 11 వరకు కొనసాగుతుందని తెలిపారు. భవనాల పీనలైజేషన్‌కు నిర్మాణ విస్తీర్ణం, స్థల యాజమాన్య పత్రాలు, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే స్థిరత్వ ధృవపత్రం వంటి అన్ని అవసరమైన దస్త్రాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు, చెరువులు, వాగులు ఆక్రమించి నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్లపై వెంటనే నోటీసులు జారీ చేసి ప్రజలను క్రమబద్ధీకరణకు ప్రోత్సహించాలని సూచించారు. పథకాలపై స్పందించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటి వరకు ఎల్ఆర్‌యస్‌కు రెండు విడతల్లో 1,988 దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, బీపీఎస్ కోసం 120 రోజుల్లోగా ఎల్‌టీపీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. 1986 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 వరకు నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తిస్తుందని తెలిపారు. 60 గజాల (జీం1) లోపు నివాస గృహాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలపై పీనలైజేషన్ రుసుములో 25% రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50% రాయితీ ఉంటుందని వివరించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, జిల్లా పట్టణ నిర్మాణ అధికారి శశిలత, కుడా సహాయ ప్రణాళికాధికారి హయాత్ మొద్దిన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, క్రెడాయ్ నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు-కార్మికుల హక్కులను హరిస్తున్న నల్ల చట్టాలు రద్దు చేయాలి - కిసాన్ కాంగ్రెస్

## నూతన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా కర్నూలులో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 27)** రైతులు, కార్మికుల హక్కులను హరిస్తున్న నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ. సూర్యప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు సూచనల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కర్నూలులో నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడారు. ఆర్ఎస్ రోడ్డుసర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు కిసాన్ కాంగ్రెస్, కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కొత్తగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక%–%రైతు వర్గాలపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని, వాటిని రద్దు చేసి వారి హక్కులు కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే. రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టీయూసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కార్మిక నాయకులు మహేష్, జేమ్స్, ఆనందంతో పాటు రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

# రెవెన్యూ పరిపాలనకు సంఘీభావం

## -బి ఎస్ ఎస్ నాయకులు అమరేష్



**ఎమ్మిగనూరు, నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** అవమానవీయ ఘటనకు లోనైనా అట్రాసిటీ బాధితురాలైన గోవిందమ్మకు ఎమ్మిగనూరు టౌన్ మిలటరీ కాలనీ నందు ప్లాట్ నెంబర్ 70 ను కేటాయిస్తామని స్థానిక తహసిల్దార్ వారు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రకటన చేసి రెండు వారాలు అయింది, ఇంతలోనే భూ బకాసురులు ఆ స్థలంలో బండలు పాతుకుని అధికారుల పరిపాలనకు ఆటంకం కలగజేయడం వలన బహుజన సమైఖ్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ అధికారులకు సంఘీభావంగా ఆర్ ఐ హాఫిజ్, వీఆర్వో బసవరాజు తో కలసి ఆ స్థలాన్ని పరిశీలించి రెవిన్యూ రికార్డులలో ఎవరి పేరు లేకపోయినా అనాముకులు వచ్చి ఇలా స్థలాన్ని కబ్జా చేస్తే అది చట్ట వ్యతిరేకమని అన్నారు, ఈ స్థలం గోవిందమ్మకు వచ్చేంతవరకు అధికారులకు బహుజన సమైక్య సమితి తరపున సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ అనుబంధ సంఘాలు బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కదిరికోట బతుకమ్మ, సుమాల చార్లెస్, బి ఎస్ ఎస్ నాయకులు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 29న డప్పుల ఆత్మగౌరవ సభ



**ఎమ్మిగనూరు, నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం కర్నూలు జిల్లా 5వ మహాసభలు నవంబర్ 29న ఎమ్మిగనూరులో జరగనున్నాయి. ఈ సందర్భంగా దళిత డప్పుల ఆత్మగౌరవ ప్రదర్శన బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు, కరుణాకర్ తెలిపారు. గురువారం కర్నూలులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, పాలక వర్గాలకు స్టేజీ కళాకారులపై ఉన్న కనీస ఆధరణ కూడా, తరతరాలుగా అంటరానితనాన్ని భరిస్తూ ఆకలితో అలమటిస్తున్న సాంప్రదాయ కళాకారుల పట్ల లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభకు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నగర పరిశుభ్రత-భద్రత అందరి బాధ్యత

## కమిషనర్ పి. విశ్వనాథ్



**ఖాళీ స్థలాల శుభ్రత తప్పనిసరి**

**రోడ్లపై పశువులు వదిలితే చర్యలు**

**ఆహారం బహిరంగంలో పారవేతపై నిషేధం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 27)**
నగర పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, రహదారి భద్రత విషయాల్లో ప్రతీ పౌరుడు తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్యం, నగర అందం దృష్ట్యా సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.
నగరంలో పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు తక్షణమే శుభ్రం చేయాలని సూచించారు. సూచనలు అమలు చేయని పక్షంలో నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.
రహదారులపై పశువులను వదిలిపెట్టే యజమానులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్టు కమిషనర్ తెలిపారు. రోడ్లపై కనిపించే పశువులను గోశాలకు తరలించి, ఒక వారంలో జరిమానా చెల్లించకపోతే యాజమాన్య హక్కులు రద్దు చేసే చర్యలు తీసుకోనున్నట్టు వెల్లడించారు.
హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ తదితర సంస్థలు మిగిలిన ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో పారవేయరాదని కఠినంగా ఆదేశించారు. ఇలాంటి చర్యలు నగరంలో కుక్కల బెడద పెరుగడానికి కారణమవుతాయని పేర్కొన్నారు. మిగిలిన ఆహారం తప్పనిసరిగా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకే అప్పగించాలన్నారు.
స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగర నిర్మాణంలో ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ పి. విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్

## కర్నూలు జిల్లా పోలీసుల అవగాహన కార్యక్రమం -అత్యవసర సమయంలో మహిళలకు రక్షణగా శక్తి ఆప్ విద్యార్థినులకు పోలీసు శాఖ సూచనలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 27)**
మహిళల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్పై అవగాహన కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా పోలీసులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి ఎం. ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.
శుక్రవారం కర్నూలు రూరల్ పరిధిలోని జి.పుల్లారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ ఎం. మహబూబ్ ఖాన్, కానిస్టేబుల్ ఆర్.కే. నాయక్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ మహిళలకు రక్షణగా నిలుస్తుందని, ప్రతి మహిళ, విద్యార్థిని ఈ యాప్ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో శక్తి వాట్సాప్ నెంబర్. 79934 85111 కు మెసేజ్ పంపినా లేదా కాల్ చేసినా పోలీసులు వెంటనే స్పందిస్తారని తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎమర్జెన్సీ డయల్%–%112, మహిళ హెల్ప్ లైన్%–%181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సైబర్ హెల్ప్ లైన్%–%1930 ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని వివరించారు.
ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళా భద్రత, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో వంచన, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్రభావం, శక్తి ఎస్ఓఎస్ బటన్ వినియోగ విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ ఏఎస్ఐ శ్రీనివాసులు, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.ఎన్. ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి :సాకే హరి



**అనంతపురం ప్రతినిధి,నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో సాకే హరి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం దళిత గిరిజనులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అందులో భాగంగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలు వెంటనే పునః ప్రారంభించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీలకు కేటాయించామని చెప్పేసి ప్రకటనలు ఇస్తున్నారు కానీ ఆచరణలో దళిత గిరిజనులకు ఉపయోగపడింది ఏమీ లేదన్నారు.ఇప్పటికే రుణాల కోసం ఉమ్మడి జిల్లాలో ఎస్సీలు 9626 ఎస్టీలు 3200 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికి ప్రయోజనం లేదన్నారు. విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీల విద్యార్థుల కోసం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కొనసాగించేలా చర్యలు చేపట్టాలన్నారు.యువతను పారిశ్రామిక రంగాల వైపు అభివృద్ధి పరచడానికి యువతను పారిశ్రామిక రంగాల వైపు అభివృద్ధి పరచడానికి వృత్తి నైపుణ్య కోర్సులు శిక్షణ ఇచ్చి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని కోవృత్తి నైపుణ్య కోర్సులు శిక్షణ ఇచ్చి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న శర్మ శుద్ధి కేంద్రాలను నెలకొల్పి ఉపాధి మార్గాలు చూపాలన్నారు.

**దళిత,గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు**

దళితులు చనిపోతే పూడ్చడానికి స్మశానాలు లేకపోవడం దారుణమన్నారు. అటువంటి గ్రామాలను గుర్తించి స్మశాన హద్దులు ఏర్పర్చి ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల పట్టించుకోకపోతేఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. దళిత గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎర్రిస్వామి.తిప్పయ్య. సుంకన్న.వీరప్ప. ఎర్రిస్వామి.శ్రీరాములు.మారుతి.కిష్టా.సర్దాన్.రామకృష్ణ.చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం

**గుత్తి నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్ )**




అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని సిపిఐ పార్టీ ఆఫీసు నందు మండల కార్యవర్గము సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ కామ్రేడ్ గోవింద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ముఖ్యమైన అంశాలు పార్టీ సభ్యతను జిల్లా కేంద్రంలో డిసెంబర్ 10వ తారీకు 100 సంవత్సరాల ఉత్సాహ కార్యక్రమము అదే విధంగా చలో కంభం డిసెంబర్ 26న జరగబోయే కార్యక్రమాలకి మరి అధిక సంఖ్యలో కామ్రేడ్స్ రావాలని సభ్యత్వాలు నిర్ణయించిన టయానికి అందజేయాలని 100 సంవత్సరాల కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్నటువంటి స్థూపాలు లకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేయాలని నియోజకవర్గం ఇన్చార్జ్ గోవింద్ తెలియజేయడం జరిగింది పట్టణ కార్యదర్శి మండల కార్యదర్శి రామదాస్ రాజు యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది

# మీరే పార్టీకి మూల స్తంభాలు మరింత కష్టపడి పని చేయండి

### క్లస్టర్,యూనిట్,బూత్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
### ఎమ్మెల్యే దగ్గుపాటికి అభినందనలు తెలిపిన సభ్యులు
### భవిష్యత్ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే



**అనంతపురం రామ్ నగర్, నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్ ):**క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులే పార్టీకి మూల స్తంభాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎంపికై ప్రమాణ స్వీకారం చేసిన నగరంలోని 3 క్లస్టర్ ఇంచార్జ్ దలవాయి రమాదేవి, కో క్లస్టర్, యూనిట్, కో యూనిట్, బూత్ కమిటీ సభ్యులు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. వారికి పదవులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లస్టర్ దలవాయి రమాదేవి, కో క్లస్టర్ శ్రీనివాసులు, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, యూనిట్ ఇంచార్జులు చరిత, సల్మాన్, లక్ష్మీదేవి, దలవాయి వెంకటేష్, కన్వీనర్లు సరళ, సత్యరంగయ్య, నూరుల్లా, వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఇప్పటివరకు మీ కష్టం వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇకపై మరింత బాధ్యతగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎక్కడా ఇబ్బంది పడకూడదని, ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, బూత్ కన్వీనర్లు, కో బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం నూతన గృహప్రవేశం

### పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు



**గుత్తి నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం స్వగృహం నందు ఆలూరు పట్టణంలో నూతన గృహప్రవేశ కార్యక్రమం మరియు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కుమార్తె నామకరణం కార్యక్రమానికి పాల్గొన్న ఊబి చర్ల సర్పంచ్ చితంబరి ఊబిచర్ల ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు శివ రఘు గుంతకల్ గుత్తి పామిడి టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మీ బెదిరింపులకు భయపడం

### మీ చేతనైతే తనను పదవి నుంచి దించు దౌర్జన్యాలు, అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటాం
### 18 నెలలలో ఒక్క ముస్లింకు అయినా పదవి ఇచ్చావా -మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
మీ అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నిస్తే తనను మేయర్ పదవి నుండి దించుతా అని బయపెడతావా నీకు చేతనైతే తనను పదవి నుండి దించు అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మేయర్ మహమ్మద్ వసీం సవాల్ విసిరారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలోనే మాపార్టీకి చెందిన ఇద్దరు, ముగ్గురుతో కుమ్మక్కై తనను దించాలని చూశారని, అతని చేతకాని తనంతో వారి పార్టీ నేతల నుండి చివాట్లు తిన్నా బుద్ధి రాలేదన్నారు. తనకు మేయర్ పదవినీవు ఇవ్వలేదని గుర్తించు కోవాలన్నారు. నగరంలో 48 స్థానాలు వైసీపీ గెలిచి కార్పొరేటర్లు మద్దతుతో నేను మేయర్ అయ్యానన్నారు. అదే విధంగా తన డివిజన్ పరిధిలో రూ. 2.46 కోట్ల అభిరుద్ధి పనులు చేశానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. తన డివిజన్ పరిధిలోనే కాదు ... అన్ని డివిజన్ల పరిధిలోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మీ వైఫల్యం వల్ల పారిశుధ్యం అధ్వాన్నంగా తయారు అయ్యిందని కనీసం ఎంహెచ్ఓ ను కూడా తీసుకురాలేక పోయారని ఆయన విమర్శించారు. తనకు కానీ, మా కార్పొరేటర్లకు కానీ పనులు చేయొద్దని అధికారులకు ఎమ్మెల్యే హుకుం జారీ చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. నగరంలో గతంలోను తిరిగాను, మీ ప్రభుత్వం వచ్చాక కూడా తిరిగానని నీవు ఇక్కడ ఉంటే తెలుస్తుందన్నారు. ప్రతి వారం విజయవాడ వెళ్లి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను కలుస్తున్నానని చెపుతూ వీకెండ్ ఎమ్మెల్యే అని మీరే ఒప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 18 నెలలో ఎన్నో సార్లు కలిసినా నీ గురుంచి వారికి తెలిసి పైసా కూడా విడుదల చేయంది నిజం కాదా అని నిలదీశారు. ప్రతిసారి కంపోస్ట్ యార్డ్, ప్రోటాక్షన్ వాల్, అండర్ గ్రౌండ్ లకు అర్జీలు ఇచ్చానంటున్నారని ఎన్ని సార్లు అర్జీలు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా పందుల సమస్య ఎప్పుడూ ఉంటుందని మీరు 18 నెలల కాలంలో పందుల సమస్యకు ఏ ప్రయత్నం చేశారన్నారు. నగరపాలక నిధులతో పనులు చేస్తే అవి కూడా నీ ఖాతాలో వేసుకొంటూ మంచి నీకు చెడు మాకా అన్న విధంగా మాట్లాడటం తగదు అన్నారు. అదే విధంగా తనకు సిగ్గులేదా, మర్యాదగా మాట్లాడు అంటున్నారని ముస్లిం మైనారిటీలు అంటే నీకు అంత చులకనా అని ఎమ్మెల్యేను సూటిగా ప్రశ్నించారు. వైసీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అప్పుటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలో మేయర్ గా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, వక్స్ బోర్డ్ అధ్యక్షులుగా, ఉర్దూ అకాడమీ చైర్మన్ గా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, 10 మంది మైనార్టీలకు కార్పొరేటర్ గా అవకాశం కల్పించారని 18 నెలలలో ఒక్క పదవి అయినా మైనార్టీలకు ఇప్పించావా అని ప్రశ్నించారు. అదే విధంగా నగరంలో సోషల్ మీడియా మేధావులంటూ కొందరు ఎమ్మెల్యే మెప్పుకోసం వీడియో లు పెడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్,రహంతుల్లా, వైసీపీ నాయకులు రామచంద్ర,కుళ్ళాయి స్వామి,రియాజ్ ,కోనా రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావంతో పని చేసిన రాక్రీట్ సంస్థపై నిందలా

**హౌసింగ్ మంత్రి పార్థసారథి...**
**నిన్ను బలిపశువును చేస్తారు**
**పేదలకు ఇళ్లు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాం**
**50 వేల మంది నిరుపేద కుటుంబాలను నాశనం చేయొద్దండి**
**రాక్రీట్ సంస్థకు రూ.36 కోట్లకు పైగా బిల్లులు రావాల్సి ఉంది**
**3 సెంట్లలో ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కింది**
**కమీషన్లు దండుకోవాలనుకునే ఎమ్మెల్యేలు ఉన్నారు**
**మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**



**అనంతపురం (రాప్తాడు),నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్ ):**
కేవలం లక్షా 80 వేలతోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని గత ప్రభుత్వం నిర్ణయిస్తే పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు తమవల్ల కాదని చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో పేదలకు సేవ చేయాలనే భావనతో ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా రాక్రీట్ సంస్థ ముందుకు వచ్చి పనులు చేపట్టిందన్నారు. అలాంటి సంస్థపై నిందారోపణలు చేయడం సిగ్గుచేటు అని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. గురువారం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
గృహ నిర్మాణ శాఖలో ఎంత వెనుకబడి ఉన్నామో అందుకు కారణాలు చెప్పుకోలేక 'ఆడలేక మద్దెన ఓడు' అన్న చందంగా తాము చేయలేక నిందను ప్రతిపక్షం మీద వేస్తుండడం సిగ్గుచేటన్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా గత ప్రభుత్వంలో గృహ నిర్మాణశాఖలో అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్రం నుంచి జగన్‌మోహన్‌రెడ్డి 21 లక్షల ఇళ్లు తెచ్చారు. 30 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్నారు. సొంతంగా ఇల్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వమే కట్టించి ఇస్తుందని హామీ ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే లక్షన్నరతో రాష్ట్ర ప్రభుత్వం 30 వేలు జతకలిపి స్లాబు వరకు పని చేసేలా, తక్కిన పనుల కోసం మరో 35 వేల దాకా ఖర్చవుతుందని ఇది లబ్ధిదారుడే భరించేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ 35 వేలు కూడా డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం జీఓ ఇచ్చిందని, లబ్ధిదారులు వాటాగా చెల్లించే 35 వేల ప్రతిపాదన అమలులోకి రాలేదన్నారు.

**రెండున్నర లక్షల రూపాయలు ఎగ్గొడుతున్నారు**

మొన్న ఎన్నికల్లో 3 సెంట్లలో 5 లక్షల రూపాయలతో ఇల్లు కట్టించి ఇస్తామని తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిందని తెలియజేశారు. కేంద్రం 2.50 లక్షలు, రాష్ట్రం 2.50 లక్షలు వాటాగా ఇస్తారని హామి ఇచ్చారని, ఈరోజు ఆ హామీ నుంచి సంపూర్ణంగా తప్పుకుందన్నారు. దీనిపై చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేంద్ర ప్రభుత్వం కేవలం లక్షా 20 వేలు మాత్రమే ఇస్తోంది. ఇళ్ల నిర్మాణాల విషయంలో బీజేపీ కూడా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా డబ్బులివ్వకుండా లక్ష రూపాయల రుణాలు డ్వాక్రా సంఘాల ద్వారా అందజేస్తామంటున్నారు. అంటే రెండున్నర లక్షల రూపాయలు ఎగ్గొడుతున్నారన్నారు.
రాక్రీట్ సంస్థ ముందు పడి సేవాభావంతో పనులు చేసింది. నిజాయితీతో, ప్రజలపట్ల ఉన్న బాధ్యతగా భావించి మేము ఇళ్ల నిర్మాణాలు చేపట్టాం, నాలాంటి ఎంఎల్ఎ మీవద్ద లేనందుకు సిగ్గుపడాలి. ప్రతి పనిలోనూ కమీషన్లు దండుకోవాలనుకునే ఎమ్మెల్యేలు టీడీపీలో ఉన్నారన్నారు.

**ఆర్సీ లెవల్ వరకు ఇళ్లు నిర్మిస్తామంటే అధికారులు పట్టించుకోలేదు**

ఆప్షన్%-%3 కింద ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు ఆర్సీ లెవల్ వరకు మాత్రమే ఇళ్లు నిర్మించి ఇస్తుందని రాక్రీట్ సంస్థ ఒప్పందం చేసుకుందన్నారు. తక్కిన పనులకు 35 వేలు లబ్ధిదారులు భరించాల్సి ఉంటుంది. 35 వేల పనులు కూడా రాక్రీట్ సంస్థ చేపట్టాల్సి ఉందంటూ ప్రచారం చేస్తూ నిందలు వేస్తున్నారు. దీనిపై సంస్థ కోర్టును ఆశ్రయించాం. ఒప్పందం చేసుకున్నట్టే ఆర్సీ లెవల్ వరకు ఇళ్లు నిర్మిస్తామంటూ రాక్రీట్ సంస్థ అనేకమార్లు కలెక్టర్లు, హౌసింగ్ డైరెక్టరు, జిల్లా అధికారులకు లేఖలు రాసినా పట్టించుకోలేదన్నారు.

**ఇళ్ల నిర్మాణాలకు మరో 24 కోట్లు నష్టపోవాల్సిందే**

గత ప్రభుత్వంలో పూర్తయిన 5 లక్షల ఇళ్లు, ఈ ప్రభుత్వంలో పూర్తయ్యాయని చెప్పుకుంటున్న 3 లక్షల ఇళ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లల్లో ఆప్షన్%-%3 కింద 2 లక్షల ఇళ్లు నిర్మించారు. 3 లక్షల్లో 2 లక్షల ఇళ్లు పూర్తి చేశారంటే దాదాపు 70 శాతం సక్సెస్ రేటు. ఇక 1,2 ఆప్షన్లకు సంబంధించి 18 లక్షల ఇళ్లకు గాను 6 లక్షలు మాత్రమే పూర్తయినట్లు హౌసింగ్ మంత్రి చెబుతున్నారు. అంటే 33 శాతం మంది మాత్రమే కట్టుకున్నారు. 6 లక్షలమంది కనీసం చేతినుంచి అదనంగా రెండు లక్షల దాకా పెట్టుకున్నారు. ఈ లెక్కన రూ. 12 కోట్లు నష్టపోయారు. తక్కిన 12 లక్షల మంది కూడా ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలంటే మరో 24 కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. 70 శాతం సక్సెస్ రేటున్న ఆప్షన్%-%3 ఇళ్ల గురించి ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలపై భారం పడకుండా లక్షా 80 వేలకు స్లాబ్ వేసి ఇవ్వడం అనేది బెస్ట్ ఆప్షన్. హౌసింగ్ శాఖను నారా లోకేష్ తీసుకోవాలన్నారు. ఎందుకంటే భవిష్యత్తు ఉండాలనే ఉద్దేశంతోనైనా ఆయన పని చేస్తాడు. లేదంటే పార్థసారథి బలిపశువు అవుతారన్నారు.

# వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశం

**గుత్తి నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్ )**



అనంతపురం జిల్లా గుత్తి మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ వన్నూరు బి అధ్యక్షతన కమిషనర్ జబ్బర్ మియాఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై అధికారులపైకౌన్సిలర్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వార్డు కౌన్సిలర్లకుసమాచారం ఇవ్వకుండా రోడ్డు నిర్మాణ పనులు, నీటికొళాయి తొలగింపులు చేపడితే ప్రజలకు సమాధానం ఎవరుచెప్పాలని డిఇ హేమచంద్ర పై వైస్ చైర్ పర్సన్ బిందెవరలక్ష్మి, కౌన్సిలర్లు వరదరాజులు, నజీర్ విరుచుకుపడ్డారు.25 వార్డులో గత మూడు నెలలుగా డ్రైనేజీ వ్యవస్థ, నీటికొళాయి మరమ్మత్తులు, విద్యుత్ దీపాలను, వీధుల్లో చెత్తతొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని, వెంటనేసమస్యలను పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ పుట్ట గుంపులరాణి డిమాండ్ చేశారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం శిథిలావస్థలో ఉన్నది, నూతనవిగ్రహ ఆవిష్కరణ జరగాలని వారు పేర్కొన్నారు. అలాగేమున్సిపాలిటీ పరిధిలో కాళీ ప్రదేశాలలో, రహదారులప్రక్కన కంపచెట్లు తొలగించాలని, కుక్కల బెడద, కోతులబెడద, పందుల బెడద, దోమల నివారణకు త్వరితగతినచర్యలు చేపట్టాలని వారు తెలిపారు. తదన అనంతరంమున్సిపల్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు మైనుద్దీన్, మేనేజర్ రాంబాబు, కౌన్సిలర్లురూతమ్మ, నరేష్, అరవింద్, ఫారుక్, వాల్మీకి శివ,రమణసానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, టి పి ఓ మారుతిప్రసాద్,ఆర్ ఓ సతీష్ కమలాకర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువుకొమ్ము పాలెంలో ముత్యాలమ్మ ఆలయ శంకుస్థాపన

## రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం చెరువు కొమ్ము పాలెం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం గురువారం నాడు ఘనంగా జరిగింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథి గా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల కృపతో ప్రజల శ్రేయస్సు, గ్రామాభివృద్ధి మరింతగా నెలకొంటాయన్నారు. ఆలయం నిర్మాణం గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొంది స్తుందని పేర్కొన్నారు. తదుపరి, చెరువుకొమ్ము పాలెం గ్రామంలో జరిగిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య రైతులతో ముఖాముఖి నిర్వహించారు. సాగునీటి సమస్యలు,



ఎరువుల లభ్యత, మద్దతు ధర, పంటల మార్కెటింగ్ వంటి అంశాలపై రైతుల నుంచి వివరాలు సేకరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు. ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇక కంచికచర్ల పట్టణంలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన తెదేపా నేత కొండపనేని నాగేశ్వరరావు కుమారుడి రిసెప్షన్ వేడుకకు ఎమ్మెల్యే సౌమ్య హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వీరులపాడు మండలం గూడెం మాధవరం గ్రామంలో చిరుమామిళ్ల శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రెండు కార్యక్రమాల్లో కూటమి నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

# పెద్దవరం లో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

## డీఎంఎఫ్ నిధులతో రూ.40 లక్షల వ్యయం - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో గురువారం నాడు ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. డీఎంఎఫ్ నిధుల ద్వారా రూ.40 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, క్రక్స్ బయోటెక్ ఎండి రవిచంద్ర, కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, ఎస్సీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం గ్రామంలోని ఎస్సీ వర్గ ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు ప్రజల మేలు దిశలో పారదర్శకం గా వినియోగించబడుతున్నా యని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు రాజీ పడవద్దని సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత ఆర్ఆర్‌పేటలో తాత్కాలి కంగా పైపులైన్ నీటి నిలుపు

## బబుల్స్ ద్వారా శుద్ధ నీటి పంపిణీకి కమిషనర్ ఆదేశాలు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 27: (రిపబ్లిక్ న్యూస్)**
పాత రాజరాజేశ్వరి పేటలో తాగునీటి నాణ్యతపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని, శుద్ధ నీరు ప్రజలకు చేరేలా వెంటనే చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. పైపులైన్ల ద్వారా తాగునీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసి, బబుల్స్ ద్వారా శుద్ధమైన తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. కమిషనర్ గురువారం సాయంత్రం ఆ ప్రాంతాన్ని పర్యటించి నీటి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రంగు మారిన నీరు వస్తోందని కొందరు తెలిపిన నేపథ్యంలో, పాత పైపులైన్లను మార్చి కొత్త వాటి ఏర్పాటుకు వేగం చేకూర్చాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు.
ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి, ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలని, అవసరమైన ప్రథమ చికిత్స అందించాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై నిర్లక్ష్యం ఏ మాత్రం సహించబోమని కమిషనర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జె. శ్రీనివాస్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.అన్నపూర్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో జనసేన నేతలు

## అలయానికి 1.16 లక్షల విరాళం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 27: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం బోర్డు సభ్యురాలు తంబళ్ళపల్లి రమాదేవి ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఐటీ చైర్మన్ మిర్యాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పాటు కుమార్తె సంహిత, అల్లుడు సాత్విక్‌తో కలిసి మంగళవారం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మను దర్శించారు. అమ్మవారి దర్శనా నంతరం వేదపండితులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వ చనాలు అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి నిమిత్తం 1,16,000 విరాళాన్ని సాత్విక్%-%సంహితలు రమాదేవి సమక్షంలో దేవస్థాన అధికారు లకు అందజేశారు.




# తిమ్మాపురం ఎంపీపీ స్కూల్‌లో తంగిరాల సౌమ్య ఆకస్మిక తనిఖీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన నాణ్యత, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాల రికార్డుల నిర్వహణ వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు. తనిఖీ సందర్భం గా తరగతి గదులనుసందర్శించి విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే, భోజనం నాణ్యంగా, సమయానికి అందేలా చూడాలని, పరిశుభ్రత ప్రమాణాలు పాటించేందుకు ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తిం చాలనీ, హాజరు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాల మౌలిక సదుపాయాలు, తరగతి గదుల పరిస్థితులు, పరిసరాల పరిశుభ్రతను కూడా పరిశీలించి, అవసరమైతే తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించబడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



# కొండపల్లిలో శనివారం నిపుణ జాబ్‌మేళా

## - యువతకు బంగారు అవకాశం



**ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, నవంబర్ 27: (రిపబ్లిక్ న్యూస్)**
మెప్మా ఆధ్వర్యంలో నవంబర్ 29వ తేదీ శనివారం రోజు కొండపల్లి మునిసిపాలిటీ కిల్లా రోడ్‌లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జిల్లా స్థాయినిపుణ ఉద్యోగ మేళా నిర్వహించ నున్నట్లు మునిసిపల్ కమిషనర్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో వివిధ పరిశ్రమలు, ప్రైవేట్ కంపెనీలు, సేవా రంగ సంస్థలు భాగస్వామ్యం కానున్నాయి. నిరుద్యోగ యువతకు తగిన అర్హతల ఆధారంగా ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపడతారని కమిషనర్ చెప్పారు. నందిగామ మునిసిపాలిటీ పరిధిలోని నిరుద్యోగ యువకులు, యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అర్హతలు : 2016 నుండి 2025 వరకు పాసైనవారు10వ తరగతిఇంటర్ఐటీఐ
డిప్లొమాజిబి.టెక్, ఎం.టెక్అన్ని గ్రాడ్యుయేట్లుపీజీ ఫార్మా, నర్సింగ్‌జాబ్ కోసం ఎదురుచూస్తున్న యువతా యువకులు భారీగా పాల్గొనాలని అధికారులు సూచించారు.

# ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు: జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

## వైకల్యం శరీరానికే గాని, మనసుకు కాదు: క్రీడలు మనోధైర్యాన్ని పెంచుతాయి






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
వైకల్యమనేది శరీరానికి సంబం ధించినదే కాని మనసుకుకాదని, ప్రతిభ ముందు వైకల్యం చిన్నబోతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం సందర్భం గా గురువారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. మొదటగా జాతీయ పతాకాన్ని ఆవిష్క రించిన కలెక్టర్, క్రీడాకారుల నుండి వందనం స్వీకరించారు. అనంతరం వారికి పరిచయం అవుతూ మాట్లాడిన ఆయను "సహజంగా సకలాంగులకంటే విభిన్న ప్రతిభావంతుల మనోబలమే ఎక్కువ. సరైన తోడ్పాటు లభిస్తే ఏ విజయాన్నైనా సాధించగలరు"అన్నారు. ఇటీవల జరిగిన దృష్టి లోపం ఉన్నవారి తొలి టీ20 ప్రపంచ కప్లో భారత జట్టు సాధించిన విజయం, అందులో కీలక పాత్ర పోషించిన టి.దీపిక, కరుణ కుమారి వంటి క్రీడాకారులు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తామే విజేతలని భావించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రోత్సాహం అందిస్తే ప్రపంచాన్నే జయిస్తారు విభిన్న ప్రతిభావంతుల%-%వయో వృద్ధుల సహకార కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణ స్వామి మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులు కూడా సకలాంగులతో సమానంగా తమ లక్ష్యాలను చేరుకునే శక్తి కలిగినవారే నన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగించుకుని మరింత రాణించాలని సూచించారు.
రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో నిలదొక్కుకునేందుకు అధికారులు మరింత ప్రోత్సహించాలని కోరారు. 300 మందికి పైగా క్రీడాకారుల పాల్గొనల్ జిల్లా విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకుడు వి. కామరాజు మాట్లాడుతూ జూనియర్, సీనియర్, పురుషులు, మహిళల విభాగాల్లో చెస్, క్యారమ్స్, సాఫ్ట్ బాల్, వాలీబాల్, రన్నింగ్, ట్రైసైకిల్ రేస్, షాట్పుట్, డిస్కస్ త్రో తదితర క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పలు విద్యాసంస్థలకు చెందిన 300 మందికి పైగా విభిన్న ప్రతిభావంతులు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

**పాల్గొన్న సంస్థలు**
మెడోన్నా మూగ%-%బధిరల కళాశాల, మానసిక వికాస కేంద్రం, ప్రేమ వికాస్, అంకిత చారిటబుల్ ట్రస్ట్, సెయింట్ అన్నీ సొసైటీ, ప్రేమ్ నికేతన్ స్కూల్, సత్యసాయి చేయూత సొసైటీ, జీవజ్యోతి రెసిడెన్షియల్ స్కూల్, శ్రీ





విద్య సోషల్ సర్వీస్ స్కూల్, మెర్ల రామమ్మ మెమోరియల్ ట్రస్ట్, శిరిష రిహాబిలిటేషన్ సెంటర్, కెడివి ట్రస్ట్, విజయ మేరీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ తదితర సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలిద్దం

## -గూడూరు ఎస్సై హనుమంత రెడ్డి




**గూడూరు నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
గూడూరు ఎస్సై హనుమంత రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చైల్డ్ మ్యారేజ్ 100 డేస్ క్యాంపెనింగ్ చేయడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ దీన్ని గమనిస్తూ బాల్య ని కాపాడుకుందాం బాల్య వివాహాలను నిర్మూలిద్దాం నేటి బాలలే రేపటి పౌరులు గూడూరు ప్రజలందరూ



బాల్యవివాహాలు చేయకూడదు అది చట్ట ప్రకారం నేరం బాల్యవివాహాలు చేసినట్లయితే అమ్మాయి అబ్బాయి వారి తల్లిదండ్రులు బంధువులు మద్దతుదారులు పెళ్లి నిర్వాహకులు అందరూ శిక్షింపబడతారు దీనికిగాను రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమాణం ఉంటుంది కాబట్టి ప్రజలను మేము కోరుకునేది ఒక్కటే బాల్యాన్ని కాపాడుకుందాం వారు భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయిలో ఉండాలని మనమందరము కోరుకుందాము ఈ కార్యక్రమం కోనేరు సంస్థ వారి ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక,ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి, సోషల్ మొబిలైజర్ చిన్న రామాంజనేయులు స్కూల్ ఉపాధ్యాయులు, ఎం ఈ ఓ సుశీలమ్మ, సి ఆర్ పి భాష ఎస్సై హనుమంత రెడ్డి రైటర్ సోమ గోపాల్, కానిస్టేబుల్ రాజశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపట్నంలో భారీ గంజాయి పట్టివేత - ఇద్దరు అరెస్ట్





**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నంలో పోలీసులు పక్కా సమాచారం ఆధారంగా దాడి చేసి 5.200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తో పాటు దొంగిలించబడిన స్కూటీ కూడా నిందితుల వద్ద నుండి పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అదుపు లోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో ఒకరు మైనర్ అన్న సమాచారం లభించింది. ఇద్దరూ ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన వారేనని పోలీసులు వెల్లడించారు. గంజాయి వినియోగించినా లేదా గంజాయి కలిగి ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం సిఐ చంద్రశేఖర్ హెచ్చరించారు.

# శారదానగర్‌లో విషాదం

## డిప్యూటీ తహసిల్దార్ భార్య, కుమారుడితో కలసి మృతి





**అనంతపురం క్రైమ్, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం శారదానగర్‌లో గురువారం రాత్రి చోటుచేసుకున్న ఘటన కుటుంబాన్ని, కాలనీనంతా విషాదంలో ముంచేసింది. సత్యసాయి జిల్లా రామగిరిలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న రవి కుమార్ భార్య అమూల్య (30), ఆమె కుమారుడుతో సహా మృతిచెందిన స్థితిలో ఇంట్లో కనిపించడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకున్నప్పుడు తలుపులు లోపల నుండి గడియబడి ఉండడంతో అనుమానం రావడంతో పొరుగువారి సాయంతో తలుపు పగులగొట్టి లోపలికి ప్రవేశించగా, అమూల్య,కొడుకు తో సహా,, మృతిచెందినట్టు గుర్తించినట్లు సమాచారం. చిన్నారి కూడా ప్రాణాలు కోల్పోవడం మరింత విషాదకరం. విచారణ కొనసాగుతోంది, అనుమానాస్పద మృతి పై పోలీసులు ప్రాథమిక కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో వన్‌టౌన్ పోలీసులు కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. తల్లీకొడుకులు ఇలా మృతిచెందడానికి గల కారణాలపై స్పష్టత రాలేదు. కుటుంబ కలహాలా? మానసిక ఆవేదనా? లేక మరేదైనా బలమైన కారణమా? పోలీసులు అన్ని కోణాలను పరిశీలిస్తూ ఫోన్ రికార్డులు, ఫోరెన్సిక్ రిపోర్టులు, వ్యక్తిగత పరిణామాలను పరిశీలిస్తున్నారు. బంధువుల ఆవేదన ,మా అమ్మాయి ఏ బాధలో ఉందో మాతో ఎందుకు చెప్పలేదు? అమూల్య మరణం కుటుంబాన్ని చిదిమేసింది. ఇంత ఘోరం ఎందుకు జరిగింది?" అంటూ బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నిజం వెలుగులోకి రావాలని, విచారణ జరగాలని వారు కోరుతున్నారు.

# పెట్రోల్ బంక్ ఓపెనింగ్ కార్యక్రమంలో వైసీపీ ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి





**ఎమ్మిగనూరు, నవంబర్, 27(,రిపబ్లిక్ న్యూస్):** కేపీ అండ్ సన్స్ హెచ్పి పెట్రోల్ పంప్ బ్రాండ్ ఓపెనింగ్ లో పాల్గొన్న ఎమ్మిగనూరు నియోజకవర్గం సమన్వయకర్త రాజీవ్ రెడ్డి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి, కే పి అండ్ సన్స్ అధినేత కదిరి కోట సునీల్‌కుమార్ ఆహ్వానం మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా కేపీ, సన్స్ పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినవైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఫ్యులింగ్ స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ వైఎస్సార్సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనికోట సునీల్‌కుమార్ కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త పెట్రోల్ పంప్ ప్రాంతీయ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ, అభివృద్ధికి మరో మెట్టు కాగలదని అతిథులిద్దరూ తెలిపారు

# రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే





**ఎమ్మిగనూరు, నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు సచివాలయంతో పాటు రైతు సేవ కేంద్రాలను సందర్శించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, ఎల్ఎల్ సి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, అధికారులు, రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి పై వేటు

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం రామ్ నగర్, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో హౌస్ టాక్స్ వివరాలు ఆధునీకరణ చేయాల్సిన వాటిలో నిర్లక్ష్యం వహించిన కంబదూరు పంచాయతీ సెక్రెటరీ అశ్వర్థ రెడ్డి ని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సస్పెండ్ చేశారు. అందులో భాగంగా హౌస్ టాక్స్ వివరాల నమోదు చేయడంలో 4168 కుటుంబాలకు గాను 3714 మంది కుటుంబాలకు కంటే ఎక్కువ మంది ఇంటి యాజమానులకు ఒకటే ఫోన్ నెంబర్ ను నమోదు చేసి ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ పెండింగ్ ఉన్న జిల్లా నుంచి సెక్రటరీను నిర్లక్ష్యం వహించిన కారణంగా విధులనుంచి సస్పెన్షన్ చేయమని కమిషనర్ పంచాయతీ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అత్యధికంగా ఇంటి యజమానులకు ఒకటే ఫోన్ నంబర్ ను నమోదు చేసిన కారణంగా సెక్రెటరీ అశ్వర్థ రెడ్డి పై సస్పెన్షన్ వేటు పడింది. జిల్లాలో పంచాయతీ కార్యదర్శిలకు విధుల యందు నిర్లక్ష్యం వహించరాదని, ప్రభుత్వము ప్రాధాన్యంగా తీసుకున్న స్వర్ణ పంచాయతీ వివరాలుతో పాటు వివిధ గ్రామ పంచాయతీ పనులుకి సంబంచిన వాటిలో ఖచ్చితమైన వివరాలు సేకరించి నమోదు చెయ్యాలని జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజ నాయుడు ఆదేశించారు.

# వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ ను పరామర్శించిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

**దేవతనగర్ లో కిషోర్ ఇంటికి వెళ్లి ఎంపీ పరామర్శ..**

**హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,.**

**నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ..**

**వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు..**



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 27 రిపబ్లిక్ న్యూస్** వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ ను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పరామర్శించారు. గురువారం మదనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఎంపీ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సుమారు నెలరోజుల కిందట మిద్దింటి కిషోర్ ద్విచక్ర వాహనంలో వెళుతూ ప్రమాదానికి గురై గాయపడ్డారు. తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొంది మదనపల్లి పట్టణంలోని దేవత నగర్ లో ఉన్న తన ఇంటిలో విశ్రాంతి పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ దేవత నగర్ లోని కిషోర్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కొద్దిసేపు ఇద్దరూ పలు రాజకీయాలపై చర్చించారు. వైఎస్ఆర్సిపి బలోపేతం కోసం చేసే కార్యక్రమాల గురించి మాట్లాడుకున్నారు. ఎంపీ వెంట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి, వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, జడ్పిటిసి ఉదయ్ కుమార్, రామసముద్రం మండల కన్వీనర్ కేశవరెడ్డి, సర్పంచులు పి మహేష్ బాబు, శరత్ రెడ్డి, వలసపల్లి నాగరాజ రెడ్డి, వైయస్సార్సీపి యువజన విభాగం అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఖాదర్ యువ ,కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు, వైసిపి నాయకురాలు రేవతి తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాల్సిందే





**ఎమ్మిగనూరు, నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేస్తూ మరణించిన 13 మంది పారిశుద్ధ కార్మిక కుటుంబ సభ్యులకు మానవ దృక్పథంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చేపట్టిన 11,వ రోజు నిరాహార దీక్షలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రోజు నిరాహార దీక్షలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరు మాముల సుబ్బారాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునేప్ప పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఆపాలి.

## వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం.. -జీవో నెంబర్ 590 ను వెంటనే రద్దు చెయ్యాలి.



**వెల్దుర్తి ప్రతినిధి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)** గురువారము పబ్లిక్, ప్రవేట్, పార్ట్నర్షిప్ %ళి%పిపిపి%రి% పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ఈరోజు వెల్దుర్తి మండల ఎమ్మార్వో చంద్రశేఖర్ వర్మ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర సబ్యులు నాగ సురేంద్ర యాదవ్ లు మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పులివెందుల,మార్కాపురం ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం (పిపిపి) పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చి పేద,బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి పద్దు కింద, కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు సాధించకుండా, రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని నెపంతో పిపిపి విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాయ మాటలు చెబుతూ, వైద్య విద్యను కార్పొరేట్ కబంధ హస్తాలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీని ద్వారా ప్రజా ఆరోగ్యం కూడా అస్తవ్యస్తంగా మారుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు. పిపిపి విధానంతో 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేస్తే వైద్య విద్య బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు అందని ద్రాక్షాల మారుతుందని, అంగట్లో సరుకు లాగా వైద్య విద్య మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకోని,

పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల అద్వర్యం లో ఆందోళనలను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బాలక్రిష్ణ నాయక్. సూరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెరిఫికేషన్ మ్యాపింగ్ ప్రజలకు అవగాహన



**పత్తికొండ ప్రతినిధి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు,తుగ్గలి మండలం రామకొండ గ్రామ పంచాయితీ లో తుగ్గలి మండల MRO Sరవి,ఓటర్ వెరిఫికేషన్ ,మ్యాపింగ్ గురించి ప్రజలకు తెలపడం జరిగింది అలాగే రైతన్నా మీ కోసం కరపత్రాలు ఇంటి ఇంటి కి తిరిగి రైతులకు చెప్పి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో VRO గోపాల్, VRA చంద్ర, అగ్రికల్చర్ జాకీర్ హుస్సేన్ రాజశేఖర్ టిడిపి మాజీ సర్పంచ్ మసాల శ్రీనివాసులు ,గురుస్వామి,నాగరాజు ,అనిల్ ,విజయ్ తదితరులు.


# పైసలు ఇస్తే అక్రమ రిజిస్ట్రేషన్లు





## వసూల్ రాజా- కార్యాలయంలో నియంతన పాలన

### -క్యాబిన్లో రహస్యంగా పరిపాలన -కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు

**ఎమ్మిగనూరు, నవంబర్, 23,(రిపబ్లిక్ న్యూస్):**
అక్రమ రిజిస్ట్రేషన్లు అడ్డాకు ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మారింది. ఆకాశమే హద్దుగా అక్రమ రిజిస్ట్రేషన్లు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతొంది. ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంపురైటర్లు, రెవిన్యూ అధికారులతో సబ్ రిజిస్ట్రార్ కుమ్మక్కై ప్రజలను నిలువుగా దోచుకుంటున్నారు. ప్రధానంగా స్టాంపు రైటర్లు చెప్పిన భూములకే రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. కోట్ల రూపాయల భూముల రిజిస్ట్రేషన్లకు రూ. లక్షలు వరకు నజరానా చెల్లించాల్సిందే. లేనిపక్షంలో సవాలక్ష కొర్రీలు వేసి వారికి చుక్కలు చూపిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అవినీతి తిమింగలాలతో అన్ని వర్గాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం కేంద్రం లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ రిజిస్ట్రేష నల్లు అడ్డాగా మారింది. లంచాలు లేనిదే రిజిస్ట్రేషన్లు చేసే పరిస్థితులు కార్యాలయంలో లేకపోవడం దుర దృష్టకరం. ప్రభుత్వాలు మారుతున్నా అవినీతి అధికారుల ఆగడాలు మాత్రం మారడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అవినీతికి లంచాలకు ఆస్కారం లేకుండా పాలన సాగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆదేశాలు జారీ చేసిన అవేమీ పట్టించుకోకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతికి మూడు పువ్వులు దజను కాయలుగా విరాజిల్లుతుంది. అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిన ఏసీబీ ఎక్కడుందో కూడా వారికి తెలియని పరిస్థితి. అసలు ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ రూటే సపరేటుగా మారింది. రిజిస్ట్రేషన్ కార్యాలయం అంటేనే అవినీతికి కేరాఫ్ గా మారింది. ప్రతిరోజు వందల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు అవుతుంటాయి. రిజిస్ట్రేషన్ చేయించుకునే వారి దగ్గరనుండి రిజిస్ట్రార్ ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. రిజిస్ట్రార్ కార్యాలయంలోని రెవిన్యూ అధికారులతో సబ్ రిజిస్ట్రార్ సిట్ అంటే సిట్, స్టాండ్ అండే స్టాండుగా ఉంటున్నారన్న విమర్శలు ప్రజలు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మిగనూరుకు చెందిన ముల్లా రెహమాన్ మండలం కలుగొట్ల గ్రామంలో 199 ఏటుఏ లో తన భూమిలో 4.75సెంట్లు ప్లాట్లు వేశారు 2023లో 2ఎకరాలు పెద్ద మరివీడుకు చెందిన బోయ వెంకటేష్, బోయ రాముడు లకు రెండు ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయగా మిగతా ఇంకా 40 సెంట్లు భూమి ఉంది కదా అని రీసర్వే అనంతరం అదే సర్వేనెంబర్తో



గ్రామ సబ్ రిజిస్టర్ ఇద్దరు కలిసి 40 సెంట్లు సెంట్ అయిదు లక్షలు దాకా పలుకుతుంది దాదాపుగా 2 కోట్లు ఉండే ప్లాట్లను అక్రమంగా వెంకటేష్, రాముడు లకు ఇదే సంవత్సరంలో జూలై నెలలో రిజిస్ట్రేషన్ చేశారని సబ్ రిజిస్టర్ గ్రామ సర్వేయర్ ఇద్దరిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన తహసిల్దార్ కి పోలీసులకు ఎవరు పట్టించుకోవడంలేదని రెహమాన్ ఆరోపిస్తున్నారు. ఇలా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని. పై అధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి ఎక్కువైపోతుంది బాబూ అంటూ ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్నా అధికారులు పట్టించు కునే పరిస్థితులు ఎస్"నిపించడం లేదు. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని సబ్ రిజిస్ట్రార్ ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. రిజిస్టర్ అవినీతి తిమింగలాగా మారినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలో ఇటు జిల్లా యంత్రాంగం గానీ,



అటు రాష్ట్ర ప్రభుత్వం కానీ మీనమేషాలు లెక్కిస్తు న్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. కూటమి ప్రభుత్వంలో అవినీతికి తావులేదని స్వ యానా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు పలుమార్లు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం అమలు కాని పరిస్థితి నెలకొంది. ఇందుకు చక్కటి ఉదాహరణే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్ళా లంటేనే రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు లంచాలు చెల్లించలేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. భూముల రేట్లు భారీగా పెరిగాయి. అదేవిధంగా అక్రమ రిజిస్ట్రేషన్ల సంఖ్య ఎక్కువైందన్నారు. రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. అక్రమ రిజిస్ట్రేషన్లు రిజిస్ట్రార్లకు వరంగా మారాయనే చెప్పవచ్చు. ఎమ్మిగనూరు లోనే రిజిస్ట్రార్లు మాత్రం ఆకార్యాలయం ఒకటి ఉందన్న ఆలోచన లేకుండా యదేచ్చగా దోపిడికి పాల్ప డుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అంటే అవినీతికి కేరాఫ్ గా మారిందనే చెప్పవచ్చు. ఇటీవల కొంత మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు కార్యాలయానికి వెళ్తే రైతుల , ప్లాట్లు బ్రోకర్లు వద్దనుండి అధికంగా డబ్బులు వసూలు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ప్రధానంగా రెవిన్యూ అధికారులు సబ్ రిజిస్ట్రార్ కుమ్మక్కై నిలువునా ప్రజలను దోచుకుంటున్నారు. ఇప్పటికైనా ఏసీబీ అధికారులు తక్షణం స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు

## విష జ్వరాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఓర్వకల్ ఎంపీడీవో



**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలంలో విస్తరిస్తున్న విష జ్వరాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మండల అభివృద్ధి అధికారి అనసూయ సూచించారు. పరిశు భ్రత, తాగునీటి భద్రత, దోమలు పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని కోరారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వైద్య శాఖతో సమన్వయంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## సంపతి ఎల్లారెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం కర్నూలు నగరంలో బళ్ళారి చౌరస్తా దగ్గర ఉన్న సంపత్ నగర్ లో డెంటల్ డాక్టర్ లక్ష్మీ రెడ్డి తండ్రి మాజీ వీఆర్వో సంపతి ఎల్లారెడ్డి (పెద్దకర్మ) కార్యక్రమంలో పాల్గొని సంపతి ఎల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, సంతాపం తెలిపిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు మరియు యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి

## ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి




**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఓర్వకల్లు మండల నాయకులు సతీష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కేరళలోని తిరువనంతపురంలో అధ్యయనం పోరాటం అనే నినాదంతో 1970 వ సంవత్సరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అని దీర్ఘకాలిక లక్షలతో భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ లాంటి పోరాట యోధుల ఆశయ సాధన కోసం పనిచేస్తుందన్నారు. అందరికీ ఉచిత నాణ్యమైన విద్య అందాలనే నినాదంతో అలుపెరగని పోరాటం చేస్తూ 55 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందన్నారు. దేశానికి ఎందరో మేధావులను, డాక్టర్లను, రాజకీయ నాయకులను, ఉపాధ్యాయులను, న్యాయవాదులను అందించిన ఘనత ఎస్ఎఫ్ఐ సంఘానికి ఉందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ విద్యారంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న నిర్ణయాలు ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియజేసి విద్యార్థులకు నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పేద విద్యార్థుల రక్షణ కోసం నిలబడి వారికి అండగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు, స్కాలర్షిప్పులు,ఫీజు రియంబర్స్మెంట్ సమయానికి అందించాలని అనేక రకాల డిమాండ్లపై మహాసభలు మరింత లోతుగా చర్చించి అందరికీ విద్య ఉపాధి నిచ్చే విద్యగా ఉండాలని లక్ష్యంతో ఆలూరులో డిసెంబర్ 4,5 తేదీలో జరిగే ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎల్ల కృష్ణ శరత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు,కల్లూరు మండలం : నెరవాడ సర్పంచ్ గోపిరెడ్డి ఆహ్వానం మేరకు కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీ, బాలాజీ నగర్ నందు గోపిరెడ్డి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిలుగా వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వెటర్నరీ పదం వాడకూడదని వ్యాఖ్యానించడం తగదు

### రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పారా వెటర్నరియన్ సంఘాలు.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
పశువైద్య విద్యలో డిగ్రీ లేకుండా 'వెటర్నరీ' అనే పదాన్ని వాడకూడదని రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ ఇటీవల చేసిన ప్రకటనను ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు నంద్యాల జిల్లా జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ అసోసియేషన్, ఏపీ ఎన్జీవీఎఫ్ నాయకులు హెూం నందు చర్చించుకుని ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పారా వెటర్నరియన్స్ విభాగం ఆవిర్భావం నుంచి నేటి వరకు పశుసంవర్ధక శాఖ అభివృద్ధిలోనూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో గ్రామీణ రైతాంగానికి చేరవేయడంలోనూ తాము కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారా వెటర్నరియన్స్ ను వెటర్నరీ అసిస్టెంట్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, జూనియర్




వెటర్నరీ ఆఫీసర్స్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ వంటి హెూదాలతో గుర్తించిందని, మిగిలిన రాష్ట్రాల వలె మన రాష్ట్రంలోనూ తమ క్యాడర్లు 'వెటర్నరీ' పేరుతోనే కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. 2015లో అప్పటి ప్రభుత్వం 'పారా వెటర్నరీ కౌన్సిల్' గా అనుమతినిచ్చిందని, 2023లో అది వెటర్నరీ కౌన్సిల్ యాక్ట్ రూపంలో చట్టబద్ధత పొందిందని తెలిపారు. చట్టపరంగా మరియు ప్రభుత్వ పరంగా తమకు ఉన్న గుర్తింపును కాదని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు.
వెంటనే ఇటువంటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీయొద్దని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె. రాముడు, జిల్లా ట్రెజరర్ పి.ఎల్. చంద్ర యాదవ్, సులోచన ఎల్.ఎస్.ఏ మరియు వి.ఏ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, రాజేష్, రవీంద్ర కుమార్, శశిధర్ రెడ్డి, మద్దిలేటి ఏపీ ఎన్జీవీఎఫ్ సీనియర్ నాయకులు టి. సుధాకర్ రావు,జి.శ్రీనివాసులు,బి. శ్రీనివాస్ రెడ్డి,కె. సునీల్,సుబ్బలక్ష్మి, పద్మావతమ్మ. మరియు జిల్లా పశు సంవర్ధక శాఖ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు ఎట్టిపరిస్థితులలో నష్టపోకూడదు..

### రెండు రోజుల్లో ధాన్యం బకాయిలు చెల్లించండి -అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు

**అమరావతి,నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ఏ రైతు కూడా పండించిన పంటకు నష్టపోకూడదని, పంటలకు ధరలు తగ్గకుండా, కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్ల బకాయిలను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రబీ సీజన్లో 50.75 లక్షల టన్నుల ధాన్యం సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు గానూ రూ. 13,451 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ, "చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు. ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుని రెండు రోజుల్లో చెల్లింపుల




ప్రక్రియ పూర్తి చేయాలి. భారీ వర్షాలు పడతాయన్న హెచ్చరికల నేపథ్యంలో రైతులకు తగినన్ని గోనె సంచులు అందించాలి," అని ఆదేశించారు. పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తెచ్చిన కొత్త విధానాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు వివరించారు. దీంతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నుంచే కేంద్ర టెక్స్టైల్స్ కార్యదర్శి నీలం రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. కొత్త నిబంధనల వల్ల రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వర్ష సూచన ఉన్నందున త్వరగా పరిష్కరించాలని కోరారు. పత్తి కొనుగోళ్ల సమస్యపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, ఈ బాధ్యతలను కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలుకు అప్పగించాలని అధికారులకు సూచించారు. అరటి, జొన్న ధరల సమస్యల పరిష్కారానికి స్థానిక వ్యాపారులు, ఎగుమతిదారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతులను అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు.

## రైతన్నా మీకోసం వస్తున్నాం..

### -కరపత్రాలు ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన..

### -నలకదొడ్డి టిడిపి అధ్యక్షులు బత్తిన రాజశేఖర్

**పత్తికొండ ప్రతినిధి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'రైతన్నా మీ కోసం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే గురువారం మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో ఎమ్మెల్యే కేఈ. శ్యాంకుమార్. టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ లు ఆదేశాల మేరకు టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పథకాలపై కరపత్రాలు ద్వారా ఇంటింటికి వెళ్లి రైతులకు అందించారు. అందులో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు,ఆధునిక పద్ధతులు అవలంభించేందుకు,ప్రకృతి వ్యవసాయం,టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్,పెట్టుబడి సాయం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టారని అన్నారు. పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కేఈ. శ్యాం కుమార్ తోనే అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ సెక్రెటరీ దివ్య,టిడిపి నాయకులు రఘు శేఖర్,హరివర్ధన్,మల్లికార్జున,శ్రీనివాసులు, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శివ బాలి రెడ్డికి జాతీయస్థాయి పురస్కారం

**ఉత్తమ వైజ్ఞానిక పరిశోధన పత్రం అవార్డు. -వారణాసి బెనారస్ హిందూ యూనివర్సిటీలో ప్రదానం**

**అభినందించిన నంద్యాల ఫిజియోథెరపీస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కన్వీనర్ డాక్టర్ రోహిణి, కోశాధికారి డాక్టర్ జగదీష్.**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ఫిజియోథెరపిస్టుల సంఘం కార్యదర్శి డాక్టర్ శివ బాలి రెడ్డి వారణాసి లో ఉన్న బెనారస్ హిందూ యూనివర్సిటీ మెడికల్ సైన్సెస్ ఇన్స్టిట్యూట్ లో ఇటీవల జరిగిన రెండు రోజుల అంతర్జాతీయ స్థాయి సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ వైజ్ఞానిక పరిశోధన పత్రం పురస్కారం ప్రదానం అందుకున్నారు. ఉత్తరప్రదేశ్ మధుర లో ఉన్న సంస్కృతి విశ్వవిద్యాలయం రిహాబిలిటేషన్ సైన్సెస్ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న నంద్యాలకు చెందిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శివ బాలి రెడ్డి అంతర్జాతీయ సదస్సులో "ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్సల తర్వాత రోగి పునరావాసంలో ఫిజియోథెరపీ పాత్ర"అన్న అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ వైజ్ఞానిక పరిశోధన పత్రం అవార్డు ను నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ సంతోష్ పాండే, సైంటి ఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణ శర్మ, నిర్వాహక కార్యదర్శి జ్ఞాన్ పురీ అంద చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ బాలి రెడ్డి కి నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కన్వీనర్ డాక్టర్ రోహిణి, కోశాధికారి డాక్టర్ జగదీష్ , సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

# "డిసెంబర్ 5న జరగనున్న మెగా పిటియంకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తల్లిదండ్రులు మరియు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానం"

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** డిసెంబర్ 5న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మెగా తల్లిదండ్రులుఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పిటియం)ను నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై పిల్లల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా చర్చించాలని ఆమె సూచించారు. గురువారం, కలెక్టర్ చాంబర్ నుంచి ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో మెగా పిటియం ఏర్పాట్లపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ డిసెంబర్ 5వ తేదీ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కొనసాగుతుందని... ఇందులో విద్యార్థుల అకడమిక్ ప్రదర్శన, చదువులో ఎలా ఉన్నారు, ఇతర కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారు, అభివృద్ధి ఎలా ఉంది అనే విషయాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడుతారన్నారు. సమావేశం అనంతరం హెచ్‌పిసి ను విద్యార్థులకు అందజేస్తారని, తద్వారా పిల్లల స్థితిని తల్లిదండ్రులు స్పష్టంగా తెలుసుకునే అవకాశముంటుందని వివరించారు. మధ్యాహ్నం 12.45 గంటల నుంచి తల్లిదండ్రులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు, పరీక్ష ఫలితాలు, దినచర్యా పురోగతి తదితర వివరాలను సమయానుకూలంగా తెలుసుకోవడానికి ప్రభుత్వం అందించిన లీప్ యాప్ ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే, ఎఫ్.ఎల్.ఎన్. పరిధిలో విద్యార్థులు చదువుతున్న తరగతికి తగ్గ పఠనలేఖన నైపుణ్యాలు ఉన్నాయా లేవా అన్న విషయంపై కూడా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చిస్తారని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల సిలబస్ డిసెంబర్ 5 నాటికి పూర్తికాబోతోందని, అక్కడి నుంచి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా వారికి పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ అందించనున్నట్లు స్పష్టం చేశారు. పాఠశాలలకు ప్రభుత్వం అందించిన మౌలిక వసతులు, క్రీడా సామగ్రి, లర్నింగ్ కిట్లు, అలాగే విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను కూడా పిటియం సందర్భంగా తల్లిదండ్రులకు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాన్ని సమీక్షించనున్నారని, ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పరిధిలోని పాఠశాలల్లో హాజరుకానున్నారని తెలిపారు. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అందరూ ఈ మెగా పిటియంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో పారదర్శకమైన, సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు

**చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో స్పష్టమైన, సక్రమమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి సమగ్ర చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌కు వివరించారు. విజయవాడలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ మ్యాపింగ్ మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్%-%2026 సంబంధిత సన్నాహక పనులపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిగింది. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తో పాటు డీఆర్‌ఓ రాము నాయక్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఏ దరఖాస్తులూ పెండింగ్‌లో లేవని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల రేషనలైజేషన్ ప్రతిపాదనలను ఇప్పటికే పంపించినట్లు, వాటికి సంబంధించిన బిఎల్‌ఓ వివరాలన్నీ సమర్పించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి బిఎల్‌ఓ ఖాళీలూ లేవని, ఎన్నికల ఖర్చుల నివేదికను కూడా సీఈఓ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల పనితీరు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు. రేషనలైజేషన్ అనంతరం ఏర్పాటైన కొత్త పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన బిఎల్‌ఓల జాబితాను కూడా పబ్లిష్ చేసినట్లు తెలిపారు. తద్వారా, ఖచ్చితమైన ఓటర్ల జాబితా, పారదర్శకతను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో స్వచ్ఛమైన, తప్పులులేని ఓటర్ జాబితా రూపొందించడానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ముఖ్యంగా సిమిలర్ ఫోటోలు, మరో ప్రాంతానికి మారినవారి పేర్లు, మరణించిన వారి పేర్లు, ఒకే ఇంటి నంబర్‌పై అధిక సంఖ్యలో ఓట్లు, ఒకే వ్యక్తి పేరుతో అధిక ఓట్లు వంటి లోపాలను పూర్తిగా తొలగించాల్సిందిగా ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఈ సందర్భంగా సీఈఓ కూలంకుషంగా చర్చించారు.

## ఓంకార క్షేత్రంలో జాయింట్ డైరెక్టర్ ప్రత్యేక పూజలు



**బండి ఆత్మకూరు, నవంబర్ 27 ,(రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి వెలసిన ఓంకార క్షేత్రంలో పి.శ్రీనివాసులు జాయింట్ డైరెక్టర్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ విజయవాడ కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం ఆయన కుటుంబ సమేతంగా ఓంకార క్షేత్రం చేరుకోగానే ఆలయ చైర్మన్ అల్లే చెన్నారెడ్డి కార్య నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ తో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తర్వాత ఆయన కుటుంబ సమేతంగా స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకము కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించారు. పూజల అనంతరం ఆలయ మర్యాదపూర్వకంగా వారిని సన్మానించి ఆలయ అర్చకులు చక్రపాణి శర్మ, మృగపానిశర్మలు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఏ ఎస్ ఓ అరుణ, విఆర్ఓ అబ్దుల్ కలాం ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి.. బాలికల ఉన్నత విద్యకు తోడ్పడాలి.




**నంద్యాల బ్యూరో, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాలని అలాగే బాలికల ఉన్నత చదువులకై ప్రతి ఒక్కరు తోడ్పడాలని నంద్యాల జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఎస్ పి జి హై స్కూల్ హెడ్మాస్టర్ అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సతీష్ కుమార్ మాట్లాడుతూ "బాల్య వివాహాలు చట్టవిరుద్ధం-చట్టాలపై అవగాహన" అనే కార్యక్రమం లో నంద్యాల పట్టణంలోని హెూలీ క్రాస్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవాహాలకు దూరంగా బాలికలకు అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్యవాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం అందితే వెంటనే అధికారులకు సమాచారం అందిస్తే వారిని కఠినంగా శిక్షించే విధంగా సెలవు తీసుకుంటామని బాల్జీ వివాహాలు జరిపిన వారు ఏ స్థాయిలో ఉన్న శిక్ష అభి అవుతారని ఆయన అన్నారు. బాల్ వివాహాల నిర్మూలన కోసం 1098 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# చందాల పేరుతో దందాలు సరికాదు

**రాజకీయ అక్కసుతో పబ్బతి వేణు పై ఎరుపు కట్ర -పబ్బతి వేణుకు ఆర్యవైశ్యుల అండ**

**ఎరుపు దందా బారిన పడిన బాధితులకు న్యాయం చేస్తాం-శ్రీ వాసవి యువసేన సేవా సమితి**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో పి ఏ వి గ్రూప్ యజమాని శ్రీ వాసవి యువసేన సేవాసమితి ఫౌండర్ మరియు అధ్యక్షులు ఆర్యవైశ్య నాయకులు పబ్బతి వేణుగోపాల్ రెండు దశాబ్దాల కాలంలో వినియోగదారుల నమ్మకాన్ని చూడగొని వ్యాపార రంగంలో తనదైన సేవా కార్యక్రమాలతో రాజకీయాలలో ముందంజలో ఉన్నాడు. పి ఏ వి గ్రూప్ నిర్వహిస్తున్న నిర్మాణరంగంలో వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఎంతోమంది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్న పీఏ వి గ్రూప్ సంస్థ యజమాని పబ్బతి వేణుగోపాల్ పై సిపిఐ పార్టీ వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తూ బ్లాక్మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడడం దారుణం అని శ్రీ వాసవి యువసేన సేవా సమితి సెక్రటరీ సుంకు బాలసుబ్బయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందాల పేరుట దందాలు చేస్తున్న కొందరు వ్యక్తులకు వ్యాపారస్తులు సహకరించవద్దన్నారు. దందాలు చేస్తున్న ఇటువంటి వ్యక్తులను ప్రోత్సహించడం అంటే మనం ఉంటున్న ఇంటిని మనమే నిప్పు పెట్టుకున్నట్లు అవుతుందని హితవు పలికారు. రాజకీయంగా పబ్బతి వేణు ఎదుగుదలను ఓర్వలేక అక్కసుతో కొందరు వ్యక్తులు చేస్తున్న ఎరుపు కుట్రను ప్రజలు తిప్పి కొడతారు అన్నారు. ఎరుపు కండువాలు వేసుకొని వచ్చి దందా చేస్తూ ఇంటి పట్టాలి ఇప్పిస్తామని మాయమాటలు చెబుతూ పేద, మధ్య తరగతి ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇచ్చి మోసపోయిన బాధితులు మమ్మల్ని సంప్రదిస్తే చట్టపరమైన చర్యలకు సహాయం అందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పబ్బతి వేణుకు పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ అండగా నిలిచినందుకు శ్రీ వాసవి యువసేన సేవా సమితి తరపున వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ సతీష్ కుమార్, ట్రెజరీ గోవిందరాజు ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ గా తిమ్మారెడ్డి.నియమకం



**గుత్తి నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం బిజెపి రాయలసీమ కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జ్‌గా గుత్తి మండల పరిధిలోని వన్నె దొడ్డికి చెందిన తెగదొడ్డి తిమ్మారెడ్డి ని నియమించినట్లు కేంద్ర బిజెపి కార్యాలయం ప్రకటించింది. బిజెపి అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేశ్ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేస్తామని తిమ్మారెడ్డి తెలిపారు. అనంతరం జిల్లా లోని బిజెపి నాయకులు,గుత్తి మండల బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# నవంబర్ 28న డి ఈ ఏ ఎఫ్ అకౌంట్స్ యాక్టివేషన్ శిబిరం.

**ఖాతాదారుల డబ్బు%-%హక్కులను నిర్ధారించేందుకు ప్రత్యేక కార్యక్రమం**

**లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన "మీ డబ్బు%-%మీ హక్కు" (ఆపకీ పూజాజీ, ఆపకా అధికార్) జాతీయ ప్రచార భాగంగా, నంద్యాల జిల్లాలో నవంబర్ 28న కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఒక రోజు డీఈఏఎఫ్ అకౌంట్స్ యాక్టివేషన్ క్యాంప్ నిర్వహించనున్నట్టు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం, ఆర్బిఐ, ఎస్ సి బి ఐ, ఐ ఆర్ డి ఏ ఐ, ఐపిఎఫ్ ఏ వంటి ప్రముఖ నియంత్రణ సంస్థల సంయుక్త సమన్వయంతో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతోంది.

లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల్లో 10 సంవత్సరాల పాటు ఉపయోగంలో లేని ఖాతాలను క్లెయిమ్ చేయని ఖాతాలుగా పరిగణించి వాటిలోని మొత్తాన్ని ఆర్.బి.ఐ నిర్వహించే డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ కు బదిలీచేస్తాయని తెలిపారు. ఈ మొత్తాన్ని తిరిగి పొందేందుకు ఖాతాదారులు లేదా హక్కుదారులు సంబంధిత బ్యాంకుకు దరఖాస్తుతో పాటు కేవైసీ పత్రాలు సమర్పించడం ద్వారా తమ హక్కును పొందవచ్చని వివరించారు. నవంబర్ 28న జరిగే జిల్లా స్థాయి శిబిరంలో బ్యాంకులు ప్రజలకు డిజిఏఎఫ్ ఖాతాల వివరాలు, క్లెయిమ్ చేసే విధానం, అవసరమైన పత్రాలు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించనున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ శిబిరం విజయవంతం కావడానికి బ్యాంకులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులందరూ హాజరై సహకరించాలని రవీంద్రకుమార్ ఆ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**రేగోడు, శంకరంపేట ఆర్ , అల్లాదుర్గ్, టేక్మాల్, ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియ పరిశీలన**


**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిది నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
: గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టెక్మాల్ హవేలీ గన్పూర్, పాపన్నపేట , శంకరంపేట ఆర్, 160 సర్పంచ్, 1402వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో రేగోడు, శంకరంపేట ఆర్, అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కు భారీ షాక్
## సొంత గూటికి చేరిన మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు



**హత్నూర నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**కాంగ్రెస్ ప్రజా పాలనా అని అందరిని మోసం చేస్తూ వున్నారు ఇలాంటీ పార్టీలో వుండి ప్రజలకు ఏ లాంటి సేవలు చెలక పోతున్నాను ఉండలేక అందుకని సొంత కూటికి వెళ్తున్నాను ఇప్పుడు జరిగే పంచాయతీ ఎన్నికల్లో ప్రతి పంచాయతీ లో %BRS% జండా ఎగురావేయాలని కష్టపడ్తానని ఈరోజు మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ముద్దు బిడ్డ పేదల పెన్నిధి మన %MLA% శ్రీమతి వాకిట సునీత లక్ష్మారెడ్డి దుబ్బాక %MLA% కొత్త ప్రభాకర్ రెడ్డి మాజీ హత్నూర ఎంపీపీ సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి గారి నర్సింహా రెడ్డి మరియు ఇబ్రహీం యువ నాయకులు రక్యం సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రచారంలో ముందుగా దుసుకెళ్తున్న వార్డు మెంబర్స్

**హత్నూర 27 నవంబర్ (రిపబ్లిక్ న్యూస్ )**
కొన్యాల గ్రామంలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటినుండి %BRS% నుండి పోటీ చేసే క్యాండెట్లు చాలా విశ్రుతంగా ప్రచారం చేస్తున్నారు (9వార్డు ) మెంబర్ బ్యాగారి రాజు (10వార్డ్) మెంబర్ మాదారం ప్రజ్ఞ ప్రచారంలో ముందజలో వున్నారు ఎవరిని అడిగిన వీళ్ళు ఇద్దరు పోటీలో వున్నందుకు ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తసున్నారు మీరు గెలిస్తే మా వార్డులు అభివృద్ధి చెందుతాయాన్ని మనస్ఫూర్తిగా నమ్ముచున్నాము ఎవరిని అడిగిన మా ఓటు %BRS% కె అంటున్నారు

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికలపరిశీలకులు భారతి కల్పతినాయక్

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని మెదక్ జిల్లా సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ అధికారులకు సూచించారు.గురువారం హవేలీ ఘన్పూర్ మండలంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్, వ్యయ పరిశీలకులు, బలరాం,జిల్లాఅదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ ఎస్పీ మహేందర్ కలిసి నామినేషన్ల కు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు.





నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. వ్యయ పరిశీలకులు బలరాం మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించని ఎడల గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థులకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు.నామినేషన్ల కేంద్రాల పరిశీలనలో తహసిల్దార్ సింధు రేణుక, ఎంపిడిఓ రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అల్మాయిపేట బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బుడ్డోల రవిశంకర్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామానికి చెందిన బుడ్డోల్లరవిశంకర్ యువ నాయకుడు గా పేరు ప్రఖ్యాతలు కలిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో అల్మాయిపేట గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ఉంటున్నానంటూ ప్రచారాలు చేసుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఇదివరకే గ్రామములో కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న యువ నాయకుడిగా అల్మయిపేట్ గ్రామంలో గ్రామం నుంచి సర్పంచి అభ్యర్థిగా బరిలో ఉంటున్న నన్ను గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి గ్రామానికి సేవ చేసి అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి నా వంతుగా కృషి చేస్తానని ఒక నమ్మకంతో ముందుకు వస్తున్న నన్ను కుల మతాలకతీతంగా రాజకీయ పార్టీలకతీతంగా నన్ను మీ బిడ్డల ఆశీర్వదించి సర్పంచిగా నాకు మీ అందరి ఆశీర్వాదాలతో నన్ను ముందుకు వెళ్లేలా నడిపిస్తారని కోరుకుంటున్నాను



# జోగిపేటలో డిప్యూటీ ఎమ్మార్వో పోస్ట్ ఖాళీ.!

**- డిప్యూటీ ఎమ్మార్వో గా కొనసాగిన మధుకర్ రెడ్డి..**

**-ప్రస్తుతం తాహసిల్దారుగా కొనసాగింపు..**

**-డిప్యూటీ డిప్యూటీ తహసిల్దార్ పోస్ట్ భర్తీ చేస్తారా లేదా.?**

**-ఈ అధికారి మధికర్ రెడ్డిని బదిలీ చేయాలని పలు సంఘాల నాయకుల డిమాండ్**





**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కొనసాగిన అధికారులు ఆయా చోట్ల బదిలీ అనే ప్రక్రియ లేకుండా కొనసాగుతున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఉన్న అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు బదిలీ అయ్యారు. కానీ ఈ అధికారికి బదిలీ వేటు లేదా..? ఈయనకు వెనకాల ఉన్న సపోర్ట్ ఎవరు..? డిప్యూటీ ఎమ్మార్వో పోస్ట్ ఖాళీ.. ఎమ్మార్వో పోస్ట్ ఖాళీగా ఉంటే డిప్యూటీ ఎమ్మార్వో మధుకర్ రెడ్డికి తహసిల్దారుగా బాధ్యతలు ఇచ్చారు.. మరి జోగిపేట ఆర్డీఓ కి జాయింట్ కలెక్టర్గా ప్రమోషన్ లభించింది.. ఆ పోస్ట్ కూడా ఖాళీ అవుతే.. ఆ ఆర్డీఓ పోస్ట్ కూడా ఈ అధికారికి అప్పజెప్తారా..?ఉదాహరణకు తీసుకుంటే.. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సొంత ఇలాకా%ు% అయినా జోగిపేట పట్టణ కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఎన్నోసార్లు తహసిల్దార్లు బదిలీలయ్యారు. డిప్యూటీ ఎమ్మార్వోలు మాత్రం కొన్నేళ్లుగా కొనసాగుతూ వచ్చారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి ఒకే చోట మూడేళ్ల పాటు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ దానికి పూర్తి భిన్నంగా ఆందోల్ మండలం జోగిపేట పట్టణ కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో 2022 అక్టోబర్ 22వ తేదీన డిప్యూటీ ఎమ్మార్వో గా మధుకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం%ు% దిగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో అధికారుల బదిలీలు జరిగాయి కానీ.. జోగిపేట రెవెన్యూ యంత్రాంగంలో డిప్యూటీ ఎమ్మార్వో గా ఆ అధికారి నిర్వహణ మూడేళ్లు పూర్తయి నాలుగవ ఏట నడుస్తుంది.. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ అధికారిని బదిలీ చేయడంలో ఎందుకంత ప్రేమ చూపిస్తుందో అనేది అర్థం కాని ప్రశ్నగా మారింది.! డిప్యూటీ ఎమ్మార్వో కొనసాగిన ఆయన్ను తహసిల్దారుగా ఇంచార్జ్ పైన ఇచ్చారా పూర్తిస్థాయిలో ఇచ్చారా అనేది జిల్లా అధికారులకు తెలియాలి.! ఈ అధికార అంటే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వానికి అనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.! ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు, ప్రస్తుత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని వేరే చోటకు బదిలీ చేసి డిప్యూటీ తహసిల్దార్, తహసిల్దార్ లను కొత్తవారిని నియమించాలని ఆందోల్ ప్రజానీకం తోపాటు ప్రతిపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులు పలు, సంఘాల నాయకులు కోరుతున్నారు.



## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను కలిసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ డా జైపాల్ రెడ్డి

**రాయికల్ పట్టణం, నవంబర్ 27,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల డిప్యూటీ డీఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డా జైపాల్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన డా. జైపాల్ రెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్‌కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సాయిబాన్ పేట్ సర్పంచ్ బరీలో శేరి నాగిరెడ్డి...

**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
మాజీ %mla% చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు నాపై తపక్క ఉంటాయి. ఆశీర్వదించండి అండగా ఉంటా గ్రామ అభివృద్ధికి తోడ్పడతా అని ముందుకు వచ్చారు.
అందోల్ మండలం సాయిబాన్ పేట్ గ్రామంలో సర్పంచు రిజర్వేషన్ జనరల్ రావడంతో ఆశావాదులు ఎక్కువగా కనబడుతున్నారు. కానీ ప్రతిపక్ష పార్టీలో ఎవరు అనేది ఆలోచనలోఉన్నారు అదే సమయంలో గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు %brs% ప్రజా నాయకుడు,శేరి నాగిరెడ్డి గారు, సర్పంచ్ ఎన్నికల్లో బరిలో ఉంటానని ప్రజలు నన్ను ఆశీర్వదించి అందరిస్తారని ఒక దృడమైన నమ్మకంతో మీ ముందుకు వస్తున్నానని అయన తెలిపారు. అలాగే మాజీ %mla% చంటి క్రాంతి కిరణ్ అండదండలు నాకు ఉంటాయని అయన ధీమా వ్యక్తం చేశారు. ఎలక్షన్ టైమ్ లో వీలు దొరికితే క్రాతన్న గాని రాహుల్ కిరణ్ సార్ వస్తామని మాట ఇచ్చారు. నాగిరెడ్డి మంచి స్వబావమ్ కలిగిన వ్యక్తి ఏ విషయంలోనైనా ఆపద వస్తే నేనున్నాను తమ్ముడు అనే దయగున్నం.కలిగిన వ్యక్తి బడుగు బహినా వర్గాల ఆశ జ్యోతి అతను. నమితే తెగించి పోరాటం చేసే ఆరాటం తనది.ఆయనకు జనం సపోర్ట్ ప్యాన్స్ పాలో ??చూపిస్తున్నారు ప్రజలు నాయకులు గ్రామ అధ్యక్షులు పూరడి. పాండు రంగం. అలాగే మాజీ ఎంపీపీ జోగు బాలయ్య గారు మాజీ సర్పంచ్ ప్రభాకర్ గ్రామ పెద్దలు మరియు యువత యువజన నాయకులు అందరు అయన తోడుగా నిలబడి గెలుపు లక్ష్యంగా అండగా ఊటమని నిర్ణయం తికున్నారు.



# రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**-అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ వెంకట రమణ, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్**

**రాయికల్ పట్టణం నవంబర్27,( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ గురువారం అన్ని జిల్లాల ఎస్పీలతో, పోలీస్ కమిషనర్లతో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు, పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, క్రిటికల్ ప్రాంతాల మీద పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్ధంగా పనిచేయాల్సి వుంటుందని. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని నామినేషన్ మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడేవారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను బైండోవర్ చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్ ల వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల అనంతరం విజేత ర్యాలీ నిర్వహించే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ హాజరై, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున చర్యల వివరాలను డీజీపీకి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తో పాటు, అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ వెంకట రమణ,ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్,రఫీక్ ఖాన్ పాల్గొన్నారు.



# ఐ క్యాంప్, బ్లడ్ క్యాంప్ కు విశేష స్పందన

**పేద ప్రజల కోసం క్యాంపుల ద్వారా తమ సేవా -ఎల్ఎన్ఆర్ యువసేన,బంటు వేణుగోపాల్ ఆధ్వర్యంలో**





**వికారాబాద్ జిల్లా నవంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
పేద ప్రజలకు సేవలు అందించాలని లక్ష్యంతో ఎల్ఎన్ఆర్ యువసేన, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బంటు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఐ క్యాంప్, బ్లడ్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ క్యాంపులకు విశేష స్పందన లభించింది. గురువారం తాండూరు పట్టణం సాయిపూర్ 11వ వార్డులో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్ , ఎల్ఎన్ఆర్ యువసేన సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం,రక్త దాన శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను కాంగ్రెస్ నాయకులు, ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై శిబిరాలను ప్రారంభించారు. ఈ శిబిరాలలో పేద ప్రజలు కు శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో యువకులు చేసినా రక్తదానాన్ని సేకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. యువ నేతలు సామాజిక సేవలో పేద ప్రజలకు సేవలు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అందరు రక్తదానికి ముందుకు రావాలన్నారు. అదేవిధంగా పేదల కోసం ఎల్ఎన్ఆర్ యువసేన కంటి వైద్య శిబిరం నిర్వహించడం పేద ప్రజలకు ఉచితంగా కంటి చూపును ప్రసాదించడం ఒక వరం అని అన్నారు. ఈ శిబిరాల సేవలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్ మాట్లాడుతూ. జిల్లా ఆసుపత్రిలో రక్త నిల్వల కొరత ఏర్పడడంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఏ ఆపద ఉన్న తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.

ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు లొంక నర్సింలు మాట్లాడుతూ హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో పేదల కంటి చూపు కోసం ఉచితంగా ఈ సేవను అందిస్తున్నట్లుగా తెలిపారు.

అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు,





కాంగ్రెస్ నాయకులు బంటు మల్లప్ప, నర్సింగ్ రావు, సాయిపూర్ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్ మండల గ్రామ పంచాయతీల నామినేషన్ కొరకు

# పది క్లస్టర్ గ్రామాలు ఎంపిక

**రాయికల్ పట్టణం,నవంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు పది క్లస్టర్ గ్రామాలను ఎంపిక చేశారు మొత్తం గ్రామలు 32 వార్డులు 276 కలవు 30 నవంబర్ నుండి నామినేషన్ల రెండవ గట్లము మొదలు అల్లిపూర్ వార్డులు 14 కిస్టంపేట్ వార్డులు 10 కురుమపల్లి వార్డులు 6 సింగర్రావుపేట్ వార్డులు ఎనిమిది శ్రీరామ్ నగర్ నాలుగు వార్డులు అల్లిపూర్ గ్రామపంచాయతీలో, అయోధ్య 10 వార్డులు ఉప్పుమడుగు 8 వార్డులు ఉప్పు మడుగు గ్రామపంచాయతీలో, ఆలూరు ఎనిమిది వార్డులు రాజనాగర్ ఎనిమిది వార్డులు వీరాపూర్ 8 వార్డులు ఆలూరు గ్రామపంచాయతీలో, అల్య న్యాయక్ తండా ఎనిమిది వార్డులు ధర్మాజీపేట 8 వార్డులు కైరే గూడెం నాలుగు వార్డులు తటల్వాయి 8 వార్డులు తాటల్వాయ గ్రామపంచాయతీలో, దేవనపల్లి 8 వార్డులు కట్కాపూర్ 8వార్డులు వస్థపూర్ ఎనిమిది కట్కాపూర్ గ్రామపంచాయతీలో, చింతలూరు 8 వార్డులు మ%శీ%క్య నాయక్ తండ ఎనిమిది వడ్డలింగాపూర్ ఎనిమిది వడ్డలింగాపూర్ లో గ్రామపంచాయతీలో, జగన్నాథ్ పూర్ 8 కొత్తపేట్ 10 మూట పెల్లి 10 వడ్డెర కాలనీ 8 వార్డులు కొత్తపేటగ్రామ పంచాయతీ లో, ఇటిక్యాల్ 14 వార్డులు రామారావు పల్లి ఆరు వార్డులకు ఇటికాల గ్రామపంచాయతీ లొ,చర్ల కొండాపూర్ 8 వార్డులు కుమ్మరి పెల్లి 10 వార్డులు మైతాపూర్ 12 వార్డులు మైతాపూర్ గ్రామపంచాయతీ, భూపతిపూర్ 10 వార్డులు రామాజీపేట్ 12 వార్డులు భూపతిపూర్ గ్రామ పంచాయతీలో నామినేషన్లు వెయ్యాలి

# సర్వీస్లో వున్నా ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**-పి ఆర్ టి యు టి స్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంబాల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**

**రాయికల్ పట్టణం, నవంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రస్తుత సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశాడు శీతాకాలపు పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి పరీక్ష నుండి ఉపాధ్యాయులందరికీ మినహాయింపు వచ్చే విధంగా చట్ట సవరణ చేసి ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రాయికల్ మండల శాఖ అధ్యక్షుడు అంతడుపుల గంగ రాజం,ప్రధాన కార్యదర్శి రాపర్తి నరసయ్య,జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు కన్నవేణి మల్లారెడ్డి పొన్నం రమేష్ లక్కడి రాజిరెడ్డి కడకుంట్ల బైరాజ్ దొంతి సతీష్ రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ శివాజీ రెడ్డి ఫంక్షన్ హాల్ కు సిసి రోడ్డు ఏర్పాటు చేయండి

**-గోనేకాపురెడ్డి సంఘ అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్**



**రాయికల్ పట్టణం, నవంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన శివాజీ రైతు యువజన సంఘం సభ్యులు రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ను కలిసి శివాజీ రెడ్డి ఫంక్షన్ హాల్కి సిసి రోడ్డు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారుదానికి మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వాఅధికారులకు పంపుతానని అధికారుల అనుమతి రాగానే ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కుంభాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు జిల్లాల మల్లారెడ్డి కోశాధికారి కడపటి రాజేందర్, కార్యవర్గ సభ్యులు దమ్మ గంగారెడ్డి జిల్లాల గంగారెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ దిమ్మతిరగాలి**

**మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి పిలుపు**

నిజామాబాద్,,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా లారీకి 1.5 క్వింటాలు కోతలు పెట్టి వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారని, రేవంత్ ప్రభుత్వం మాత్రం సంఘబంధ సభ్యులకే చీరెలు పంపిణీ చేస్తుండడంతో మహిళలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.

# మాక్ అసెంబ్లీతో కనువిప్పు కావాలి

**జగన్‌కు యనమల చురకలు**

అమరావతి,,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థుల మాక్ అసెంబ్లీ జగన్‌కు కనువిప్పు కావాలని మాజీ స్పీకర్, టిడిపి నేత యనమల రామకృష్ణుడు అన్నారు. సభలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

# పదవ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు అవకాశం

**రాయికల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్**

**రాయికల్ పట్టణం, నవంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2025-26 విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ప్రత్యేక అవకాశాన్ని ఈనెల 29 నుండి డిసెంబర్ ఏడో తేదీ వరకు కల్పించినట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ రాయికల్ పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ తెలిపారు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు

# రాయికల్ పట్టణం గుడికోట దేవాలయాన్ని కోరుట్ల సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు సందర్శన




**రాయికల్ పట్టణం, నవంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో గల చెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర స్వామి గుడి కోటను కోరుట్ల సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు

సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు కమీటీ సభ్యులు పండ్లు అందజేశారు ఆలయ విశిష్టతను పురోహితులు మంగోలి సతీష్ శర్మ వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శ్రీధర్, ప్రచార కార్యదర్శి బత్తిని నిరంజన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దెబ్బతీస్తున్న తుఫాన్లు !

**,నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**
మరో తుఫాన్ ద్విత్వాహ్ దూసుకుని వస్తోంది. అది ఎంతటి బీభత్సం సృష్టిస్తుందో అన్న బెంగపట్టుకుంది. తుఫాన్లు వచ్చినప్పుడల్లా రైతన్నలు వణుకుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ ఒక్క రైతుకు సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. అందుకే తుఫాన్లు వస్తున్నాయంటే రైతులకు కన్నీరు రావడంతో పాటు, కంటిమీద కునుకు లేకుండా పోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులను ముంచేస్తున్నారు. అటు కేంద్రం ఆలస్యంగా సర్వే బృదాలను పంపడం, వారు లెక్కలు వేసి పంపే అరకొర సాయం ఎప్పుడో రైతుల ఖాతాల్లోకి పడుతుందో తెలియని దుస్థితి ఉంది. అందుకే ఇప్పుడు పంటలను త్వరగా అమ్ముకునే దుస్థితిలో ఉన్నారు. తుఫాన్ రానుందన్న హెచ్చరికలతో ధాన్యం నూర్పి అమ్మకాలు సాగిస్తున్నారు. తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి దాపురించింది. ప్రతి ఏడాది రాష్ట్రంపై తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. ఈ ఏడాది విరుచుకుపడిన మొంథా తుపాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. ఇప్పటికీ అనేకమందికి సరైన పరిహారం అందడం లేదు. ప్రభుత్వాలు ప్రకటించే సాయం అరకొరగా ఉంటున్నాయి. ఇటీవల నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి రైతులు ఇదే విషయాన్ని వివరించారు. తుపాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా, నష్టాన్ని నివారించలేకపోతున్నామంటూ కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు కూడా చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించినప్పటికీ, పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. పైగా వాతావరణ మార్పుల కారణంగా విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షం కురవడం, వాగులు, వంకలు పొంగి అనూహ్య వరదలు చోటు చేసుకోవడం, విపరీతమైన వేగంతో గాలి వీచడం వంటి వైపరీత్యాలు సాధారణంగా



మారుతున్నాయి. దీంతో నష్టం భారీగా పెరుగుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నిజానికి మొంథా తుపాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుపాను బారినపడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తుపాను కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులైనారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగి, 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టమూ ఉంది. అయితే, ప్రభుత్వం రూపొందించిన ఈ లెక్కల మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో 6,384 కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికలో వ్యవసాయం, మత్స్యకార, చేనేత, పశుసంవర్ధక రంగాలతో పాటు విద్యుత్, రహదారులు, ఇళ్లు, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బ తిన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తక్షణ సాయంగా 2,622 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, తీరప్రాంతంలో సముద్ర కోత నివారణ పనుల కోసం ఉప్పాడకు రూ.323 కోట్లు, విశాఖ సమీప ప్రాంతాలకు రూ.203 కోట్లు, శ్రీకాకుళం ప్రాంతానికి రూ.98 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. పంటల బీమా లేకపోవడంతో నష్టాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ సమయంలో తమను విస్మరిస్తున్నారంటూ కౌలు రైతులు అనేకచోట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటే నష్ట తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే నష్టం అంచనా కోసం కేంద్ర బృంద త్వరగా పర్యటించి, అంచనాలు వేసినా అవి డబ్బురూపంలోకి వచ్చేది ఎప్పుడో చెప్పలేం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగానే స్పందించిది. అయితే, ఇదొక్కటే చాలదు. కేంద్ర బృందం పర్యటించినంత మాత్రాన నిధులు ఇచ్చినట్లు కాదు. కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి కేంద్రానికి ఉండాలి. విపత్తుల సమయంలో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించే వ్యవస్థ రావాలి. అత్యవసర సాయం కింద ఎంతో, కొంత నిధులు వెంటనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. ఈ నేపథ్యంలో విపత్తు అంచనాలు లెక్కకట్టేందుకు వచ్చే కేంద్ర బృందం పర్యటన తరువాతైనా కేంద్రం ఉదారంగా స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన తక్షణ సాయాన్ని వెంటనే విడుదల చేయడంతో పాటు, పూర్తిస్థాయి పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా విడుదల చేయగలగాలి. హుద్‌హుద్ తుపాన్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చూసుకోవాలి. అదే సమయంలో రైతులు, కౌలురైతులతో పాటు నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే! ఆ మేరకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధపడాలి. అలాగే ఇందుకోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలి. ప్రత్యేక నిధి ఉంటే తుపాన్ల సమయంలో నష్టపోయిన రైతులకు, ప్రజలను తోణం అదుకునే వీలుంటుంది.

# శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన తుపాన్

## తుఫాన్‌కు దిత్వాహ్‌గా నామకరణం

## మత్స్యకారులను అప్మత్తం చేసిన అధికారులు

## ఎపిలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక

విశాఖపట్నం, ,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులు తోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇక 30వ తేదీన నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలో పూర్తిగా భిన్న పరిస్థితులు ఉన్నాయి. మొన్నటి వరకు తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. కానీ గత నాలుగు రోజులుగా ఈ తీవ్రత తగ్గింది.

# రైతులపై మొసలి కన్నీరు ఆపండి

## మీ ఐదేళ్ల పాలనలో ఎలా ఉండేదో తెలుసు -రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాం

## 24గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నాం -వైసిపి నేతల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి నాదెండ్ల

విజయవాడ, ,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** ఐదేళ్ల పాటు రైతులను కనీసంగా కూడా పట్టించుకోని వైకాపా ఇప్పుడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం వింతగా ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ధాన్యం సేకరణ మొదలు, వారికి వివిధ రకాల సాయం అందించడంలో గత ఐదేళ్లలో ఎలా ఉండేదో రైతులే చెబుతారని అన్నారు. రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంట్యూ÷ర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ



ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు.

మూడు నెలల్లో జరగాల్సిన పక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

---------------

# దిగివచ్చిన చంద్రబాబు.. రాజధాని రైతులతో కీలక చర్చలు

,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వంలో రాజధాని అమరావతి రైతుల సమస్యలపై సరైన స్పందన కనిపించడం లేదన్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఇటీవల కాలంలో రైతుల నుంచి అనేక విమర్శలు, ఆరోపణలు పెరిగిపోవడంతోపాటు.. మరో ఉద్యమానికి రైతులు సిద్ధమవుతున్నారన్న సమాచారంతో ముఖ్యమంత్రి చంద్రబాబులో చలనం వచ్చిందని అంటున్నారు. దాదాపు 18 నెలలుగా రైతులు సమస్యల పరిష్కారం కోసం సీఆర్డీఏ, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అలసిపోయారని, ఇక అధికారులు, నాయకుల తీరులో మార్పు రాదన్న ఆవేదనతో ఆందోళనకు సిద్ధమవుతున్నారని ప్రభుత్వ అనుకూల మీడియాలో సైతం ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై సీరియస్‌గా ఫోకస్ చేశారు. బుధవారం రైతుల సమస్యలపై మున్సిపల్ మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో చర్చించిన సీఎం.. గురువారం సాయంత్రం రైతులతో భేటీ కావాలని నిర్ణయించారు. చంద్రబాబు 3.0 ప్రభుత్వంలో రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు వదులుకున్నారు. రాజధాని ప్రాంత రైతులను భాగస్వాములుగా పరిగణిస్తూ ప్రభుత్వం వారితో ఒప్పందాలు చేసుకుంది. భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను అప్పగిస్తామని హామీ ఇచ్చింది. రాజధాని అభివృద్ధి చెందితే తమ భూములకు విలువ వస్తుందనే సహృదయంతో రైతులు భూములు ఇచ్చేశారు. అయితే ఇలా భూములు వదులుకున్న రైతుల విషయంలో సీఆర్డీఏ, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. భూములిచ్చిన రైతుల్లో 90 శాతం మంది గతంలోనే ప్లాట్లు కేటాయించగా, 10 శాతం మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు అప్పగించడంలో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. గత ప్రభుత్వంలో



రాజధాని అంశాన్ని తొక్కిపెట్టడంతో రైతుల ఇబ్బందులు అలానే కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్య పరిష్కారమవుతుందని రైతులు ఆశించగా, సీఆర్డీఏ అధికారులు రైతులను తమ దగ్గరకు రానీయకుండా అడ్డుకోవడంతోపాటు సమస్యలపై నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది. మున్సిపల్ మంత్రి నారాయణ, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వంటివారు చొరవ తీసుకున్నా కొందరు సీఆర్డీఏ అధికారులు పనిచేయడం లేదని ఫిర్యాదులు ఎక్కువైపోయాయి. దీనిపై ప్రభుత్వ అనుకూల మీడియాలోనూ వ్యతిరేక కథనాలు రావడంతో ప్రభుత్వం, ముఖ్యంగా సీఎం చంద్రబాబు షాక్ తిన్నారని అంటున్నారు.ఈ పరిస్థితుల్లో గురువారం రాజధాని అంశంపై అటో.. ఇటో తేల్చేయాలని సీఎం నిర్ణయించారు. బుధవారం సీఆర్డీఏ, పురపాలక శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన రైతుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గత పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్న రాజధాని రైతులకు న్యాయం జరగాలని సీఎం సూచించారు. భూములు త్యాగం చేసిన రైతులకు ప్రభుత్వం తరపున అదే స్థాయి సహకారం అందాలని సీఎం అభిప్రాయపడ్డారు. అపరిష్కృత సమస్యలను కేబినెట్ ముందు ఉంచాలని ఆదేశించారు. %బాశ్రీంశీ =ఋుస% - శివజ్యోతి ఆధార్ కార్డును టీటీడీ బ్లాక్ చేసిందా? అసలు నిజం ఇదీ ఇదే సమయంలో రాజధాని రైతులతోనూ సమావేశం కావాలని సీఎం భావించారు. గురువారం సాయంత్రం రైతు నాయకులతో పాటు సమస్యలు ఉన్న రైతులు అందరినీ కలవాలని సమాచారం పంపారు. సీఎం చంద్రబాబు తమ సమస్యలపై సానుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు మాత్రం కొర్రీలు వేస్తూ తమను వేధిస్తున్నారని రైతులు రగిలిపోతున్నారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో మాట్లాడి తాడోపేడో తేల్చుకోవాలని వారంతా నిర్ణయానికి రావడంతో రాజధాని రైతులతో సీఎం సమావేశం ప్రాధాన్యం సంతరించుకుందని అంటున్నారు.

# ఢిల్లీలో ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

## డ్రగ్ కార్టెల్‌లో ఉన్న 50మంది నైజీరియన్ల అరెస్ట్

హైదరాబాద్,,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** దేశరాజధాని ఢిల్లీ తెలంగాణ ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టి డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్న 50 నైజీరియన్లను పట్టుకుంది. వీరంతా వీసా గడువు ముగిసినా మనదేశంలో తిష్టవేసి కూర్చుకున్నారు. మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేస్తున్న ఈగల్ పోలీసులు ఈ భారీ ఆపరేషన్లు పూర్తి చేశారు. దిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. దిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో దిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి వందమంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది. ముందస్తు పక్కా సమాచారంతో ఈగిల్ బృందం అక్కడి పోలీసుల సహకారంతో దీనిని చేపట్టింది. నైజీరియన్లను విచారిస్తే మరిన్ని వివరాలు రాబట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు.

-----

# ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

## కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ, ,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

# ఐ-బొమ్మ కేసులో కీలక మలుపు..

# నిర్వాహకుడు రవి మళ్లీ కస్టడీకి!

**ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి మరోసారి పోలీసుల కస్టడీకి**

**నేటి నుంచి మూడు రోజుల పాటు విచారించనున్న సైబర్ క్రైమ్ పోలీసులు**

**బ్యాంకు ఖాతాలు, నెట్‌వర్క్‌పై మరింత సమాచారం రాబట్టడమే లక్ష్యం**

**ఇటీవల ఐదు రోజుల పాటు విచారించిన అధికారులు**

హైదరాబాద్,,**నవంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** పైరసీ వెబ్‌సైట్ 'ఐ-బొమ్మ' కేసులో ప్రధాన నిందితుడైన ఇమంది రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మరోసారి కస్టడీలోకి తీసుకున్నారు. ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు అతడిని



విచారించనున్నారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు, ముఖ్యంగా అతడి బ్యాంకు ఖాతాలు, నెట్‌వర్క్‌కు సంబంధించిన పూర్తి సమాచారం రాబట్టేందుకు పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఇటీవల ఐ-బొమ్మ కేసులో రవిని అరెస్టు చేసిన పోలీసులు, కోర్టు అనుమతితో ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఆ సమయంలో కొన్ని కీలక ఆధారాలను సేకరించినప్పటికీ, అతడి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలు లభ్యం కాలేదని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మరోసారి కస్టడీకి అనుమతించాలంటూ కోర్టును ఆశ్రయించారు.పోలీసుల అభ్యర్థనను పరిశీలించిన న్యాయస్థానం, మూడు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చింది. దీంతో చంచల్‌గూడ జైలులో ఉన్న రవిని సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విచారణలో అతడి నెట్‌వర్క్ ఎంతవరకు విస్తరించి ఉంది, ఆర్థిక మూలాలపై పోలీసులు దృష్టి సారించనున్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# పని గంటల వివాదంపై కీర్తి సురేశ్ తెలివైన సమాధానం



సినీ పరిశ్రమలో కొన్ని నెలలుగా చర్చనీయాంశమైన '8 గంటల పని' వివాదంపై ప్రముఖ నటి కీర్తి సురేశ్ స్పందించారు. తన కొత్త చిత్రం 'రివాల్వర్ రీటా' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ నటి దీపిక పదుకొణె ప్రారంభించిన ఈ చర్చపై కీర్తి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.పనివేళల గురించి మాట్లాడుతూ.. "నేను 9 నుంచి 6 గంటలైనా, 9 నుంచి 9 గంటలైనా పనిచేయగలను. అదొక సమస్య కాదు. కానీ ఉదయం 9 గంటలకు సెట్‌లో ఉండాలంటే, నటీనటులు తెల్లవారుజామున 5 గంటలకే లేవాలి. మేకప్ పూర్తి చేసుకుని 7:30 కల్లా లొకేషన్‌కు చేరుకోవాలి" అని వివరించారు. షూటింగ్ పూర్తయ్యాక ఇంటికి చేరేసరికి చాలా ఆలస్యమవుతుందని, దీంతో విశ్రాంతికి సమయం సరిపోదని అన్నారు. "మనిషికి నిద్ర చాలా ముఖ్యం. కానీ మాకు 8 గంటల నిద్ర ఎక్కడుంది?" అని ఆమె ప్రశ్నించారు.అయితే, అవసరమైతే తాను ఎన్ని గంటల పాటైనా నటిస్తానని చెబుతూనే, నటీనటుల కంటే టెక్నీషియన్ల పరిస్థితి మరింత కష్టంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. "మా కంటే వాళ్లు ఎక్కువ సమయం సెట్‌లో ఉంటారు, వారికి కేవలం రెండు, మూడు గంటల నిద్రే దొరుకుతుంది" అని అన్నారు. తెలుగు, తమిళ పరిశ్రమల్లో 8 గంటల పని విధానం ఉందని, కానీ మలయాళం, హిందీ పరిశ్రమల్లో 12 గంటల కాల్షీట్ ఉంటుందని పేర్కొన్నారు.

మొత్తంమీద, కీర్తి సురేశ్ ఒకవైపు దీపిక వాదనలోని నిద్ర ప్రాముఖ్యతను సమర్థిస్తూనే, మరోవైపు నిర్మాతలకు ఇబ్బంది కలగకుండా తాను ఎక్కువ గంటలు పనిచేయడానికి సిద్ధమని చెప్పి తెలివిగా వ్యవహరించారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# 'ఇఫీ' ఫిల్మ్ ఫెస్టివల్ లో సందడి చేసిన 'కమిటీ కుర్రోళ్లు'




చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై మెరిసింది. గోవాలో జరుగుతున్న 56వ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) 2025లో ఈ సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది.ఈ ఏడాది ఆగస్టు 9న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం, తక్కువ బడ్జెట్‌తో రూపొంది అనూహ్య విజయాన్ని అందుకుంది. కొత్త నటీనటులు సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు ప్రధాన పాత్రలలో నటించారు. నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించగా, యదు వంశీ దర్శకత్వం వహించారు. అనుదీప్ దేవ్ అందించిన సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది.

తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇప్పుడు 'ఇఫీ' వంటి ప్రతిష్ఠాత్మక వేదికపై ప్రదర్శితం కావడం పట్ల చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేసింది.




# పవన్ కల్యాణ్‌తో లోకేశ్ కనగరాజ్ ?

## .. టాలీవుడ్‌లో హాట్ టాపిక్!


దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్క్ సృష్టించుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు తెలుగులో ఓ స్ట్రెయిట్ సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో ఆయన ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారనే వార్త ఫిల్మ్‌నగర్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కన్నడలో పలు విజయవంతమైన చిత్రాలు నిర్మించిన కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నట్లు సమాచారం.'ఖైదీ', 'విక్రమ్' వంటి చిత్రాలతో గ్యాంగ్‌స్టర్ డ్రామాలను కొత్తగా ఆవిష్కరించిన లోకేశ్, ప్రస్తుతం రజనీకాంత్‌తో 'కూలీ' సినిమా చేస్తున్నారు. దీని తర్వాత రజనీకాంత్-కమల్‌హాసన్ కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్ చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం లోకేశ్ ఆ ప్రాజెక్ట్‌ను పక్కనపెట్టి, పవన్ కల్యాణ్‌తో సినిమా చేసేందుకే ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు. ఈ సినిమాలో నటించేందుకు పవన్ కూడా సుముఖంగా ఉన్నారని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం పవన్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' ఏప్రిల్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా తర్వాత ఆయన మరో ప్రాజెక్ట్‌కు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో ఆయన తదుపరి చిత్రం లోకేశ్ దర్శకత్వంలోనే ఉంటుందన్న ఊహాగానాలకు బలం చేకూరుతోంది. అయితే, ఈ వార్తలపై స్పష్టత రావాలంటే నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ' ఛాంపియన్ ' భారీ అంచనాలు




హీరో శ్రీకాంత్ కుమారుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఛాంపియన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'గిరా గిరా' విడుదలైంది. మిక్కీ జే మేయర్ స్వరాలు, రామ్ మిరియాల గానం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ గ్రామీణ సాంగ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో రోషన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కనిపిస్తుండగా, హీరోయిన్ అనస్వర రాజన్ 'తాళ్లపూడి చంద్రకళ'గా పరిచయమవుతోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి హీరోగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు మేక రోషన్ . 'పెళ్లిసందడి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు నటనలో మెరుగులు దిద్దుకుంటూ క్రమంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పుడు ఆయన కెరీర్‌లో కీలక అడుగుగా భావిస్తున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా ' ఛాంపియన్ ' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రోషన్ నటించడం ఆసక్తిగా మారింది. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ఛాంపియన్' చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని రేపింది. పీరియాడిక్ వాతావరణం, గ్రామీణ నేపథ్యం, స్పోర్ట్స్ ఎమోషన్స్ అన్నీ కలిసి ఈ సినిమా యూత్ మరియు ఫ్యామిలీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేలా కనిపిస్తోంది. తాజాగా మూవీ టీమ్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. 'గిర గిర గిరగింగిరా గిరే' అనే ఈ గ్రామీణ మట్టివాసనతో నిండిన పాట మట్టిలో పెరిగిన మనుషుల నైజం, వారి రోజువారీ జీవితాలను సహజంగా చూపిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ ఈ సాంగ్‌కు స్వరాలు సమకూర్చగా, రామ్ మిరియాల తనదైన భిన్నమైన ఫోక్ స్టైల్‌తో పాటకు ప్రాణం పోశాడు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామీణ వాతావరణాన్ని అచ్చుగుద్దినట్టు ప్రతిబింబించింది.


# విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి



విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో వస్తున్న 'వీడీ 14' సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో, 19వ శతాబ్దపు యదార్థ సంఘటనల ఆధారంగా ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'వీడీ 14' అనే వర్కింగ్ టైటిల్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇందులో స్టార్ కాస్టింగ్, టెక్నీషియన్స్ భాగం అవుతున్నారు. రెండున్నరేళ్లపాటు ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ మీద వర్క్ చేసిన రాహుల్.. సైలెంట్ గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. 'వీడీ 14' అనేది బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో రూపొందే పీరియాడిక్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ క్యారెక్టరైజేషన్, ఆయన గెటప్ చాలా కొత్తగా ఉంటాయని టాక్. ఇక ఈ సినిమాలో 'మమ్మీ' విలన్ ఆర్నాల్డ్ వోస్లూ నటిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. కనే మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఇప్పుడు ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

విజయ్ దేవరకొండ సినిమాలో సౌత్ ఆఫ్రికన్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఆయన ఇప్పటికే 'వీడీ 14' షూటింగ్ లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది. సెట్స్ లో తమిళ యాక్టర్ వినోద్ సాగర్, ఆర్నాల్డ్ కలిసి దిగిన ఓ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో హాలీవుడ్ స్టార్ ఈ సినిమాలో నటిస్తున్నారనే విషయం కన్ఫార్మ్ అయింది. ఆయన ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారో అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరిగిపోయింది.

# ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని



రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇక సినిమా బాగుందని.. చాలా కాలం తర్వాత రామ్ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అంటున్నారు. రామ్ నటన సినిమాకే హైలైట్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఎట్టకేలకు రామ్ హిట్ కొట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు ప్రేక్షకులు. మొత్తానికి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి వచ్చాడు రామ్ పోతినేని.